
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 29 జనవరి 2023





ఎంపీడీవో కృష్ణమూర్తికి సన్మానం



నవతెలంగాణ - శాయంపేట

శాయంపేట ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడు కలలో ఉత్తమ ఎంపీడీవోగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శనివారం ఆయనను ఎంపీడీవో కార్యాలయంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంజిత్ కుమార్, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, డాటా ఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

అభయ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ కాకాజీ కాలనీ ఆర్టీసీ డిపో-2 ఎదురుగా ఉన్న అభయ హాస్పిటల్ డాక్టర్ వైద్యం గౌతమ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు డాక్టర్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.00గంటల నుండి మధ్యాహ్నం 12.00గంటల వరు డయాబెటిస్, బీపీ బాధితులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేయనున్నట్టు డాక్టర్ తెలిపారు. పూర్తి వివరాలకు 0870-2434104, 9879104104లో సంప్రదించొచ్చన్నారు.

వంద కొత్త దేవాలయాల నిర్మాణంతో సమానం

- ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు




నవతెలంగాణ-పర్వతగిరి


కాకతీయుల నాటి దేవాలయాలను పునర్ ప్రతిష్ట చేయడం అంటే వంద కొత్త దేవాలయాలను నిర్మించడంతో సమానం అని ఆర్థిక వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు అన్నారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం లోని పర్వతాల శివాలయం పునర్ ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా శనివారం ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ గొప్ప కార్యక్రమం కోసం నడుం బిగించిన కల్లెడ రామ్మోహన్ రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మంత్రి హరీష్ రావు అభినందనలు తెలిపారు.ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారని, 850 ఏళ్ల నాటి శివాలయాన్ని పునర్ ప్రతిష్ఠ చేయడం గొప్ప విషయమన్నారు. రామ్మోహన్ రావు లాంటి వారు ఎంతోమంది ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా స్వచ్ఛందంగా సొంత డబ్బులతో తమ సమయాన్ని వెచ్చించి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రామ్మోహన్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు కోరిక మేరకు ఈ ప్రాంతం పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అందరం కలిసి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. నాటి జీర్ణ దేవాలయాలను పునరుద్ధరణ కోసం తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆం కృషి చేస్తున్నారన్నారని అన్నారు. యాదాద్రి, కోటి లింగాల, వేములవాడ దేవాలయాలు అభివద్ధి చేస్తున్నారని తెలిపారు.

ఘనంగా శివలింగం ప్రతిష్టాపన

పర్వతగిరిలోని చారిత్రక పర్వతాల శివాలయ పునర్ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో శివలింగం ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. మంత్రి తన్నీరు హరీష్ రావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, పసునూరి దయాకర్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య నన్నపనేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని సందర్శించారు. సర్పంచ్ మాలతి, ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇంకా రెండు రోజులే..

- మినీ మేడారానికి సమీపించిన గడువు
- మేడారంలో జాతర శోభ



నవతెలంగాణ -తాడ్వాయి

మినీ మేడారం జాతరకు గత నెలరోజుల నుండి సందర్శకులు తండోప తండాలుగా కదిలి వస్తున్నారు. మినీ జాతర (మండిమెలిగే పండుగ) వచ్చే నెల ఫిబ్రవరి 1 నుండి 4వ తేదీ వరకు నాలుగు రోజులు పండగ ఘనంగా నిర్వహించేం దుకు పూజారుల సంఘం సిద్ధమైంది. ఇప్పటికే మేడారం పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతు న్నాయి. జాతరకు ఇంకా రెండు రోజులే గడువు ఉండడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తు న్నారు. అమ్మవార్లకు పెద్ద ఎత్తున బంగారం సమ ర్పించుకుంటున్నారు. కాగా ఎన్పీడీసీఎల్, ఎండో మెంట్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం సిబ్బంది, బావు ల్లో కూడికతీత పనులు సంబంధిత అధికారులు మేడారంలోనే ఉంటూ దాదాపు పూర్తి చేశారు.

ఊరట్టం కాజ్వే పరిస్థితి అంతేనా ?

ప్రతి సంవత్సరం మేడారం మహా జాతరకు అధికారులు ఊరటం మేడారం 'కాజువే' ను లక్షల రూపాయలు వెచ్చించి తాత్కాలిక మరమ్మతులు చేపడుతుంటారు. వేసిన రెండు నెలలకే వర్షాలకు కొట్టుకొని పోతుంది. ఈసారి మినీ జాతరకు కొండాయి నుండి పగిడిద్దరాజు ఆ వైపు నుండి వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. వన దేవతలను దర్శించుకోవడానికి అనువుగా ప్రతి 45 నిమిషాలకోసారి ఆర్టీసీ బస్సును ప్రవేశపె ట్టారు. ఆర్టీసీ ఆర్ఎం, డిఎం సత్యనారాయణ ఆ ధ్వర్యంలో బస్సులు నడవ డానికి సిద్ధంగా ఉన్నాయి. నేటి నుండి ఫిబ్రవరి 5వక తేదీ వరకు బస్సులు అందుబాటులో ఉండనున్నాయి. హను మకొండ నుండి మేడారానికి పెద్దలకు రూ.160, రూ.90 చార్జీ ఉంటుందని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. అలాగే మినీ మేడారం జాతర లో 300 మంది కార్మికులతో పారిశుద్ధ్య పనులు నిర్వహించ నున్నట్టు డీపీఓ వెంకయ్య పేర్కొ తెలిపారు. జాతర ముందు, జాతరలో, జాతర అనంతరం కార్మికులు షిఫ్టులవారీగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎక్కడ పారిశుద్ధం లేకుండా చెత్తాచెదారాన్ని డంపింగ్ పంపించిన ట్లు తెలిపారు. మేడారం మినీ జాతరకు ముందు నుండే ప్రజలు సందర్శనకు వస్తున్నారు. ఇందు కోసం ఎండోమెంట్ అధికారులు క్యూలైన్లను మర మ్మతు చేపట్టారు. క్యూలైన్ల ద్వారా దర్శనాలను నిర్వహిస్తున్నారు. తాగునీటి సౌకర్యం, మంచె లను ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో రాజేంద్రం పనులన్నీ పర్యవేక్షస్తు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు.

పూజారుల పాత్ర కీలకం

మేడారం మినీ జాతరలో మేడారం సమ్మక్క- సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారుల పాత్ర కీలకం. పూజారులు వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధమైన జగ్గారావు, వివిధ శాఖ అధికారుల సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు. మినీ జాతర విజయవంతానికి ఏర్పాట్లు అన్ని పూర్తి చేశారు.

ఊరట్టం కాజ్వే పరిస్థితి అంతే నా ?

ప్రతి సంవత్సరం మేడారం మహా జాతరకు అధికారులు ఊరటం మేడారం 'కాజువే' ను లక్షల రూపాయలు వెచ్చించి తాత్కాలిక మరదలు మరమ్మతులు చేపడుతుంటారు. కానీ, వేసిన రెండు నెలలకే వర్షాలకు కొట్టుకొని పోతోంది. ఈసారి మినీ జాతరకు కొండాయి నుండి పగిడిద్దరాజు ఆ వైపు నుండి వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదు.

జనగామలో రసవత్తరంగా...

మున్సిపల్ రాజకీయం

- సర్కార్ స్పష్టతతో బ్రేక్..
- ఎమ్మెల్యే జోక్యంతో క్యాంపు విరమణ
- యాత్రలో పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ద మున్సిపాల్టీగా పేరున్న జనగామ మున్సిపాల్టీలో రసవత్తర రాజకీయాలు నడుస్తు న్నాయి. నాలుగురోజులుగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోకల జమునపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి బీఆర్ఎస్‌లోని ఒక వర్గం కౌన్సిలర్ బండ పద్మ నేతృత్వంలో 13 మంది కౌన్సిలర్లు క్యాంపుకు తరలిపోవడం ఆసక్తికరంగా మారింది. మున్సిపాల్టీలో బీఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలిపోవడం గమనార్హం. నాలుగురోజులుగా మున్సిపల్ రాజకీయాలు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. నాలుగేళ్ల తరువాతనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి రూపొం దించిన బిల్లు రాష్ట్ర గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉండడంతో జనగామ మున్సిపాల్టీలో అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధమైంది. పాత చట్టం ప్రకారమే అవిశ్వాస తీర్మానం పెట్ట వచ్చన్న యోచనతో బండ పద్మ శ్రీశైలం ఛైర్‌పర్సన్ పదవిని ఆశించి పావులు కదిపారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు సైతం ఇందుకు మద్దతు పలికినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో శుక్రవారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాద గిరిరెడ్డి జోక్యం చేసుకోవడం, రాష్ట్ర ప్రభుత్వం మున్సి పాల్టీలలో అవిశ్వాస తీర్మానానికి అనుమతినివ్వద్దని స్పష్ట మైన ఆదేశాలు ఇవ్వడంతో క్యాంపును విరమించుకొని శనివారం ఉదయం కౌన్సిలర్లు జనగామ పట్టణానికి చేరుకు న్నారు. ఎమ్మెల్యేతో చర్చలు జరుగుతాయని భావించినా జరుగలేదు. అసమ్మతి వర్గం ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్, ఫ్లోర్ లీడర్‌లను వెంటనే మార్చాలని పట్టుపడుతున్నారు. సర్కార్ ఆదేశాలు, ఎమ్మెల్యే జోక్యం వెరసి బీఆర్ఎస్ కౌన్సిలర్లు చేసేదేమి లేక ఇంటికి చేరారు. ఎమ్మెల్యేతో చర్చలు జరుగక పోవడంతో పలువురు కౌన్సిలర్లు యాత్రలకు వెళ్లినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే సరిగ్గా స్పందించకపోవడం వల్లే బీఆర్ఎస్ కౌన్సిలర్లు పలువురు మళ్లీ యాత్రలకు వెళ్లారని పట్టణంలో ప్రచారం జరుగుతోంది.

జనగామ మున్సిపాల్టీలో అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధమై క్యాంపు రాజకీయాలు షురూ అయిన నాలుగు రోజు ల్లోనే సర్కార్ తీసుకున్న నిర్ణయం, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగి రిరెడ్డి జోక్యంతో క్యాంపును విరమించుకున్నారు. అసమ్మతి గళం విప్పిన బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ఎమ్మెల్యే చర్చలు జరుపకపోవడంతో పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు మళ్లీ యాత్రలకు వెళ్లినట్లు తెలుస్తుంది. 30 మంది కౌన్సిల ర్లున్న జనగామ మున్సిపాల్టీలో బీఆర్ఎస్‌కు 18మంది కౌన్సి లర్ల బలం వుంది. తొలుత 13 మంది కౌన్సిలర్లతో బండ పద్మ శ్రీశైలం క్యాంపు నిర్వహించడం ఆసక్తికరంగా మా రింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవిని ఆశిస్తున్న పద్మ క్యాంపు రాజకీయాలు ప్రారంభించడంతో కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్లు సైతం మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ పరిణామాలు జనగామ పట్టణంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రమంలో శనివారం సర్కార్ మున్సిపాల్టీలలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి అనుమతినివ్వద్దని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలివ్వడంతో జనగామ బిఆర్ఎస్ కౌన్సిలర్లు క్యాంపును విరమించుకొని శనివారం జనగామకు చేరుకున్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సైతం అసమ్మతి వర్గానికి చెందిన పలువురు కౌన్సిలర్లతో ఫోన్‌లో మంతనాలు జరిపారు. శనివారం ఇంటికి చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లతో ఎమ్మెల్యే చర్చలు జరపాల్సి వుండగా, జరుపకపోవడంతో సుమారు 10 మంది కౌన్సిలర్లు మళ్లీ తీర్థయాత్రలకు వెళ్లినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే చర్చలు జరపకపోవడం వల్లే అసమ్మతి కౌన్సిలర్లు మళ్లీ యాత్రలకు వెళ్లారని ప్రచారం జరుగుతుంది.

ఎవరికెంత బలం ?

రాష్ట్రంలో 2020 జనవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. జనగామ మున్సిపాల్టీలో 30 వార్డులుండగా, ఇందులో బిఆర్ఎస్ 13, కాంగ్రెస్ 10, బిజెపి 4 స్థానాలను గెలుచుకోగా, స్వతంత్రులు 3 వార్డులలో గెలిచారు. స్వతంత్రులు 5వ వార్డు నుండి దేవరాయ నాగరాజు, 10వ వార్డులో నీల శ్రీజ, 29వ వార్డులో ముస్త్యాల దయాకర్‌లు విజయం సాధించారు. ఫలితాల అనంతరం వీరంతా బీఆర్ఎస్‌లో చేరారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్‌కు చెందిన తోకల జమున (26వ వార్డు) ఎన్నికయ్యారు. వైస్‌ఛైర్మన్‌గా మేకల రాంప్రసాద్ (23వ వార్డు) ఎన్నికకాగా, ఏడాది అనంతరం కాంగ్రెస్ నుండి కౌన్సిలర్లుగా విజయం సాధించిన మారబోయిన పాండు కూడా బిఆర్ఎస్‌లో చేరడంతో ఆయన్ను ఫ్లోర్ లీడర్‌గా నియమించారు. మల్లిగారి చంద్రకళ సైతం పార్టీ మారారు. దీంతో స్వతంత్రులతో కలుపుకొని బిఆర్ఎస్ 18, కాంగ్రెస్ 8, బిజెపి 4గురు కౌన్సిలర్లున్నారు. కాంగ్రెస్ నుండి బీఆర్ ఎస్‌లో చేరిన పాండును ఫ్లోర్ లీడర్ చేయడంతో అప్పటి వరకు మున్సిపాల్టీలో ఫ్లోర్ లీడర్‌గా వున్న తాళ్లపల్లి సురేందర్‌రెడ్డి (8వ వార్డు) స్థానంలో పాండును నియమించడంతో అసమ్మతికి తెరలేచింది.

25 నుండే క్యాంపులు షురూ..

జనగామ మున్సిపల్ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి బిఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు ఈనెల 25వ తేదీ నుండే క్యాంపును ప్రారంభించారు. బండ పద్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంపు ఖర్చులను 4వ వార్డు కౌన్సిలర్ మంత్రి సుమలత భరిస్తున్నారు. భువనగిరి ఎల్లమ్మ ఆలయంలో కౌన్సిలర్లతో ప్రమాణం చేయించి మరీ క్యాంపుకు తరలించినట్లు సమాచారం. ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, ఫ్లోర్‌లీడర్, 3వ వార్డు కౌన్సిలర్ పగిడిపాటి సుధ క్యాంపుకు వెళ్లలేదు.

'వంగాల' ఆధ్వర్యంలో కాంగ్రెస్ క్యాంప్..

వంగాల కళ్యాణి ఆధ్వర్యంలో 8 మంది కాంగ్రెస్ సభ్యులతో ప్రత్యేక క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ అసమ్మతి వర్గం మున్సిపల్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం పెడితే మద్దతు ఇస్తామని, లేదంటే మేం అవిశ్వాస తీర్మానం పెడితే మీరు మద్దతు ఇవ్వాలని మంతనాలు సాగించారు. తీరా శుక్రవారం అర్ధరాత్రి నుండే పరిణామాలు నాటకీయంగా అత్యంత వేగంగా మారిపోయాయి. సర్కార్ తీసుకున్న చర్యలతోపాటు జనగామ ఎమ్మెల్యే సైతం స్పందించడంతో క్యాంపు రాజకీయాలకు బ్రేక్ పడింది. కాంగ్రెస్ కౌన్సిలర్లు సైతం క్యాంపు నుండి జనగామకు చేరుకున్నారు. ఏదేమైనా గత 4-5 రోజులుగా జనగామ మున్సిపల్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బిఆర్ఎస్ నాయకత్వం మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, ఫ్లోర్ లీడర్‌లను మారుస్తుందా ? లేదా ? అసమ్మతి కౌన్సిలర్లను ఎలా సంతృప్తి పరుస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు



నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలోని పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయిస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పాత ఎర్రచెరువు సర్వే నెంబర్ 280, 283, 284, 285లోని 24 ఎకరాల్లో నాలుగు రోజులుగా నిరుపేదలు గుడిసెలు వేసు కున్నారు. శనివారం నాటికి1000 పైగా గుడిసెలు వెలిశాయి. సుమారు 1200 మంది గుడిసవాసులు ఉదయం నుండి రాత్రి వరకు తమ వేసుకున్న గుడిసెల వద్ద నిరీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ... ప్రభుత్వ భూములున్నా పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, అవి రియల్ ఎస్టేట్ వ్యాపారులపరం అవుతున్నాయని విమర్శిం చారు. గుడిసెలు వేసుకున్న వారందరికీ ఇక్కడే ఇంటి స్థలాలు పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం లక్షలాది మంది దరఖాస్తు పెట్టుకున్నారని గుర్తు చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తిస్థాయిలో కట్టలేదనీ, పూర్తయిన వాటినీ లబ్ధిదారులకు కేటాయించక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వాటి నిర్మాణాలు పూర్తయిన ప్రాంతాల్లో అర్హులైన పేదలం దరికీ తక్షణం కేటాయించాలన్నారు. అసం పూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చే యాలని కోరారు. సొంత జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. 58 జీవో ప్రకారం 120 గజాల్లోపు ఉన్న ఇండ్ల స్థలాలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటి స్థలాల పోరాట బాధ్యు లకు ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్లతో సహా ఇంటి స్థలాలు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 3వ తేదీన భూపాలపల్లి తాసిల్దార్ కార్యాల యంలో గుడిసె వాసులందరూ దరఖా స్తులు చేసుకోవాలని, 9వ తేదీన హైదరాబాదులో జరిగే ధర్నాకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపెటి రాజన్న, చెన్నూరి రమేష్ ,పొలం రాజేందర్, దమేర కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు డబ్బా రాజన్న,అతుకురి శ్రీకాంత్, పొలం చిన్న రాజేందర్, సకినాల మల్లయ్య, గుర్రం దేవందర్ పార్టీ నాయకులు బొడ్డు కిషోర్, బొడ్డు స్మరన్, రిత్విక్, విజయ్, మహేందర్ పాల్గొన్నారు.



క్రీడలు ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడతాయి

- భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

క్రీడలు ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడతాయని క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి నుంచి విజయం వరించే వరకు శ్రమించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్ స్టేడియంలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ లో భూపాలపల్లి బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలను ఎస్పి ప్రారంభించారు. ఆ తర్వాత క్రీడాకారుల్లో ఉత్సా హం నింపేందుకు వారితో కలిసి షటిల్ ఆడారు. ఈ క్రీడల్లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన 80 టీమ్ పాల్గొంటున్నాయి. రెండు రోజుల పాటు ఈ ఆటలు కొనసాగనున్నాయి. ఈ సంద ర్భంగా ఎస్పి మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొం దుతుందని అన్నారు. యువత క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని, క్రీడలతో మానసికంగా దఢంగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ రాజిరెడ్డి, డాక్టర్లు కె.ఎస్ కిరణ్, కే శ్రీనివాస్, ప్రధాన్ భరత్ రెడ్డి, భూపాలపల్లి ఎస్సై ప్రశాంత్, వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

టీజీఓ డైరీని చీఫ్‌విప్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ గెజిటెడ్ అఫీసర్ల సంఘం(టీజీఓ) హన్మకొండ జిల్లా నూతన సంవత్సర డైరీని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఐడీఓసీలోని టీజీఓ భవన్‌లో శని వారం ఆవిష్కరించారు. ముందుగా శాసన సభ్యుల నియోజక వర్గ నిధు లతో నిర్మించనున్న సమావేశ మందిర నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లా డుతూ.. స్వరాష్ట్రంలో అందరి సహకా రంతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్ధవంతంగా అందుతున్నాయని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కొరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తా నన్నారు. భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ పోచంపల్లి మాట్లాడుతూ... రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రభాగాన నిలి చిందంటే ప్రభుత్వ అధికారుల పాత్రే కీలకమన్నారు. ఉద్యోగులు, అధికా రులకు ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. ఉద్యోగులు, అధికారులు... ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిం చడంలో ముందుండాలని చెప్పారు. భవన నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రిక్రియేషన్‌కు కానీ భవన నిర్మాణానికి కానీ వినియోగించుకోవాలన్నారు. లై బ్రేరియన్‌లకు పదోన్నతి కల్పించేదుకు సీఎం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. హన్మకొండ, వరంగల్ జిల్లా కేంద్రాల్లో టీజీఓ సంఘం భవన నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఓ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు అంజద్ అలీ, కార్యదర్శులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఫణి కుమార్, కిరణ్ కుమార్ గౌడ్, కోశాధికారులు ఈగ వెంకటేశ్వర్లు, నాగనారాయణ, హనుమకొండ తహశీల్దార్ గణిపాక రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జి పాటిల్‌కు

పోలీసుల ఘనవీడ్కోలు

- నూతన ఎస్పీగా గౌస్ ఆలం, ఓఎస్డిగా అశోక్‌కుమార్ బాధ్యతల స్వీకరణ




నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా ఎస్పీగా గత నాల్గు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ కు జిల్లా పోలీస్ యావత్ యంత్రాంగం ఘనంగా వీడుకోలు పలికారు. శనివారం డిటిసి జాకారంలో ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కు నూతన ఎస్పీ గౌస్ ఆలం, నూతనంగా బాధితులు స్వీకరిస్తున్న ఓఎస్డి అశోక్ కుమార్, మంచిర్యాల డిసిపి గా బదిలీపై వెళ్తున్న ఏఎస్పీ సుదీర్ ఆర్ కేకన్, ఏటూర్ నాగారం నూతన ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న సిరి శెట్టి సంకీర్త్ గౌడ్, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది గజమాల, శాలవలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మాట్లాడుతూ విధి కింది స్థాయి అధికారులు శక్తి వంచన లేకుండా కృషి చేశారని, వారి సేవలకు వెలకట్ట లేమని, వారి శ్రమతోనే జిల్లాకు, పోలీసు యంత్రాంగానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించామని అన్నారు. ఇదే తరహాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు కూడా సహకరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన గౌస్ ఆలం మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న ఎస్పీ అడుగుజాడల్లో పయనిస్తూ జిల్లాకు మంచి సేవలందిస్తూ విద్రోహ శక్తులను అరికట్టడంలో ముందు ఉంటామన్నారు. బదిలీపై వెళ్తున్న ఎస్పీకి, బాధితులు స్వీకరిస్తున్న నూతన ఎస్పీకి పోలీసు సిబ్బంది ఘన వీడ్కోలు, ఘన స్వాగతం పలికారు.



జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించాలి : సీనియర్ సివిల్ జెడ్జి

నవతెలంగాణ- ములుగు

జిల్లా ప్రజలు ఉచిత న్యాయ సేవా కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ములుగు సీనియర్ సివిల్ జడ్జి టి మాధవి తెలిపారు. ములుగు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాదవి సఖి సెంటర్‌ను శనివారం పరిశీ లించారు. సఖి సెంటర్ అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు.సఖి సెంటర్ లో ఎన్ని డిఐర్, పోక్స్ కేసులు నమోదు అయినవి, వాటి స్టేటస్ ఎక్కడి దాక వచ్చాయని అడిగి తెలుసుకున్నారు.ఉచిత న్యాయ సహాయం కొరకు న్యాయ సేవాదికర సంస్థ ను ఆశ్రహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, సఖి కౌన్సిలర్ కల్పన, లీగల్ ప్రణయ్ ప్రసాద్,కేస్ వర్కర్ మౌనిక, సుహాసిని, ఐటీ అసిస్టెంట్ కిరణ్, డిసిపియు టీం పాల్గొన్నారు.


ఎస్సీ, బీసీ ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఎస్సీ, బీసీ ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. మొదటగా ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీని ఎన్నుకు న్నారు. ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి హాజరై మాట్లాడుతూ ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఎస్సీ బీసీ ఎస్ఎంపెచ్ హాస్టల్ లేక మారుమూల ప్రాంత విద్యార్థులు ఐలాపురం కొండాయి వెంకటాపురం ఆల్బక మంగపేట కొడిశాల తాడువాయి వాజేడు మండలాల గ్రామాల నుంచి ఏటూరి నాగారం జూనియర్ కళాశాలకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రావడానికి అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. కళాశాల సమయంలో బస్సు సౌకర్యం కూడా లేదన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని తెలిపారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే దశల వారి పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండలకమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ముక్కెర ధనుష్ , కార్యదర్శిగా మందపల్లి స్వామి, ఉపాధ్యక్షులు బట్ట స్వామి, సహాయ కార్యదర్శి జాన్ వెస్లీ, ఉపాధ్యక్షులు మేఘనాథ్, సహాయ కార్యదర్శి దుర్గం అరవింద్, కమిటీ సభ్యులు యాక చరత్, బండి ప్రవీణ్, యాక శ్రీను, కొండ గొర్ల రఘువరన్, టి రాజు, ముక్కెర మోక్షిత్, కోగిల శివకేశవ గర్ల్స్ కన్వీనర్ గా రవళి, కో కన్వీనర్‌గా హర్షతోపాటు మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.





అంగన్ వాడి కేంద్రాలు సమయ పాలన పాటించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



అంగన్‌వాడీ కేంద్రాలు సమయ పాలన పాటించాలని మల్లారం పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ సూచించారు. శనివారం మండలంలోని మల్లారం అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు,బాలింతలకు, గర్భిణీలకు ప్రభుత్వం అందించే పోషకాహారాలు అందుతున్నాయా లేదని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోజువారీ రికార్డులు తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

సూర్యనారాయణస్వామిఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి అనుబంధ ఆలయం శ్రీ సూర్య నారాయణస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణా ధికారి ఎస్ మహేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.



కోటగుళ్ళతో అనుబంధం ఉంటుంది

• మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కెకాన్

నవతెలంగాణ-గణపురం

ఉద్యోగరీత్యా ఎక్కడ పనిచేసినా గణపురం కోటగుళ్లతో తనకు ప్రత్యేక అనుబంధం ఉంటుందని మంచిర్యాల డీసీపీగా నూతనంగా నియమితులైన సుధీర్ రామ్‌నాథ్ కెకాన్ అన్నారు. సంవత్సరానికి పైగా ములుగు ఏ ఎస్పీగా సేవలందించిన ఆయన బదిలీ పై మంచిర్యాల వెళ్తూ శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ ఆయనను సాదరంగా ఆహ్వానించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. అనంతరం శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



పనుల్లో నాణ్యత నవ్వులపాలు

• ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలలను ,అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేయదానికి, మౌలిక వసతులు కల్పించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 2021-22 ఆర్థిక సంవత్సరంలో మండలానికి కోట్ల నిధులు మంజూరు చేస్తే సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో నాణ్యత నవ్వుల పాలైందని ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపుయాదవ్, పీక కిరణ్, పన్నాల కుమార స్వామి ఆరోపించారు. శనివారం మండలంలోని కొయ్యుర్,ఆన్ సాన్ పల్లి గ్రామాల్లో సంబంధిత పనులు పరిశీలిచి వారు మాట్లాడారు. ప్రభుత్వాలు మన ఊరు-మన బడి కింద 2021-22లో ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మండలంలోని 12 పాఠశాలలకు రూ.1,29,22,961 కోట్ల నిధులు, అంగన్ వాడి కేంద్రాల్లో మౌలిక వసతుల కోసం నీతి ఆయోగ్ కింద రూ.43.80 లక్షలు 10 అంగన్ వాడి కేంద్రాలకు మంజూరు చేసినట్లు తెలిపారు. గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో ప్రజాసొమ్ము దుర్వినియోగానికి గురైనట్లు ఆరోపించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారు, పర్యవేక్షణ చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ప్రధానోపాధ్యాయుడిపై ఆరోపణలు అవాస్తవం

• విద్యాకమిటి చైర్మన్ ఎడ్ల రవికుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యుర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధాయుడు రమేష్ పై పంతకాని చంద్రకళ- సంపత్ చేసిన ఆరోపణలు అవాస్తవమని ఎస్ఎంసి చైర్మన్ ఎడ్ల రవి కుమార్ అన్నారు. శనివారం పాటశాలలో కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు . పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్‌గా పంతకాని చంద్రకళ సంపత్ పదవికాలం గతంలోనే పూర్తయిందని, నూతన చైర్మన్ గా తాను గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఎన్నికైనట్లు తెలిపారు. కానీ, పంతకాని చంద్రకళ ఎస్ఎంసీ ఛైర్మన్ అని చెప్పుకుంటూ తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదన్నారు. మన ఊరు మన బడి గుత్తేదారుగా నాసిరకమైన పనులు చేయడం, పనుల్లో నాణ్యత పాటించాలంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈవిషయంపై పలు సందర్భాల్లో ఉపాధ్యాయులు నిలదీయగా వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు. పాఠశాలలో సామాగ్రిని ఉపాధ్యాయులకు చెప్పకుండా తన ఇంటికి తీసుకెళ్లినట్టు వచ్చిన వ్యాఖ్యలు అవాసత్వం అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని సంపత్‌ను కాంట్రాక్టు వర్క్ నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ రమ, సభ్యులు స్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

వైయస్సార్‌టీపీ పట్టణ యూత్ అధ్యక్షుడిగా ఉప్పుల తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ భూపాలపల్లి పట్టణ యువజన విభాగం అధ్యక్షుడిగా ఉప్పుల తిరుపతిని నియమించినట్లు జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణానికి చెందిన తిరుపతి గతంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అనేక కాలం పని చేశాడని తెలంగాణ రాష్ట్రం అభివద్ధి చెందాలంటే వైఎస్ షర్మిల తోనే సాధ్యమని జాతీయ పార్టీలు కేసిఆర్ కు అమ్ముడుపోయయని అందుకే భూపాలపల్లి జిల్లాలో జరిగిన షర్మిల ప్రజాప్రస్థాన పాదయాత్రలో తిరుపతి పార్టీలో చేరి పాదయాత్రలో క్రియాశీలక పాత్ర పోషించాడని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కషి చేయాలని కోరారు.

వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడిగా సదయ్య

నవతెలంగాణ-గణపురం



మండలం వైయస్సార్‌టీపీ మండల అధ్యక్షుడిగా సొక్కం సదయ్యను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ తెలిపారు. వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు మండల కమిటీని నియమించినట్లు అప్పం కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ... మండల కేంద్రానికి చెందిన సదయ్య. మొదటి నుండి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిని, కొద్దిరోజులు క్రితం కాంగ్రెస్ నుండి వైఎస్ఆంటీపీలో షర్మిల ఆధ్వర్యంలో చేరడం జరిగిందన్నారు. మండలంలో పార్టీని బలోపేతం కోసం కృషి చేస్తాడనే నమ్మకంతో ఆయనను నియమించినట్లు తెలిపారు..

మహాసభలను విజయవంతం చేయాలి

• ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీలలో జరిగే ఆదివాసి గిరిజన సంఘం రెండవ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎంహెచ్ బాయ్స్ హాస్టల్ లో తెలంగాణ ఆదివాసీ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర రెండవ మహాసభల కరపత్రాలు ఆదివాసీ విద్యార్థులతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలంరాజేందర్ మాట్లాడుతూ తెలంగాణా ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర 2వ మహాసభలు 2023 ఫిబ్రవరి 5,6 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జనార్దన్ రెడ్డి గార్డెన్ లో జరుగుతున్నాయన్నారు. ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రం నుండి 3000 మంది విద్యార్థులు, ఆలిండియా రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. 3సంవత్సరాలలో చేసిన కృషిని సమీక్షించుకుని, భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకొని, నూతన నాయకత్వాన్ని ఎన్నిక చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహాసభల వేదికగా గిరిజన విద్యారంగ సమస్యలపై చర్చించి, గిరిజనులలో సమగ్ర విద్యాభివృద్ధికి నిర్ణయాలు చేయడం జరుగుతుందని అన్నారు. 100శాతం అక్షరాస్యత కు, రక్తహీనతను పోగొట్టడానికి, డ్రాప్ అవుట్స్ లేకుండా, మూఢనమ్మకాల నుండి విముకికి, విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతుందన్నారు. ఆదివాసులను సమాజంలో ఇతరులతో సమానంగా తీసుకురావడానికి టీఏవీఎస్ కృషి చేస్తుందని అన్నారు. మహా సభలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థులు భీముని.ఆనంద్,టి. అనిల్, శ్రీను, రాజశేకర్, అంజిబాబు, రాజ్కుమర్, గోపాల్, రంజిత్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

• కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ- భూపాలపల్లి



ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమయ్యాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య ఆధ్వర్యంలో మూడో రోజు హాత్ సే హాత్ జోడో యాత్ర భూపాలపల్లి మండలం గొర్లవీడు తండా, వజినేపల్లి, కొత్తపల్లి, నేరేడుపల్లి మీదుగా కొంపల్లి గ్రామం వరకు కొనసాగింది. ఈ యాత్రలో ఆయా గ్రామాలలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సందేశాన్ని రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి తీసుకెళ్ళాలని తెలిపారు. స్వేచ్ఛ, అస్తిత్వపు ముప్పును తెలంగాణ సమాజం ఎదుర్కొంటోందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో నిజాం కాలంనాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్రం, కేంద్రం రెండూ విషసంస్కతిని వ్యాప్తి చేస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ తెలంగాణలో బాగుపడలేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని భూములను టీఆర్ఎస్ నాయకులు ఆక్రమించుకుంటున్నారని, ప్రాజెక్టుల పేరుతో ఎన్నో కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 74 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ కులాల పేరుతో, మతాల పేరుతో ప్రాంతాల వారీగా విభజిస్తూ రాజకీయాలు చేస్తున్న సందర్భంగా రాహుల్ గాంధీ గారు దేశంలోని ప్రజలందరినీ ఏకం చేయడానికి సాహసోపేతంగా భారత్ జోడో యాత్రను చేస్తున్నారని గుర్తు చేశారు. ఈనెల 30వ తేదీన కాశ్మీర్ లో యాత్ర ముగుస్తుందని అన్నారు. దాదాపు 3600 కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేశారని దేశ నలుమూలల నుండి ప్రజలు పాదయాత్రలో పాల్గొన్నారని తెలిపారు. రాహుల్ గాంధీ పాదయాత్ర వెల్లనిచోట్ల కూడా సూచనలు, సందేశాలు వెళ్లడానికి ఏఐసీసీ ఈ హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని తీసుకుందని అన్నారు. పలు గ్రామాల ప్రజలు వారి సమస్యలను సత్యనారాయణ రావు దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా, మండల, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్రూట్ ఫారం సమ్మక్క జాతర చరిత్ర అందరికీ తెలియాలి

• బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఫ్రూట్ ఫారం సమ్మక్క సారమ్మ జాతర చరిత్ర రాష్ట్ర నలుమూలలకు తెలియాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ అన్నారు. శనివారం మండలంలోని చలువాయి పంచాయతీ ఫ్రూట్ ఫారం గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారమ్మ జాతరను పార్టీ మండల కమిటీ బృందం దర్శించుకుంది. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ చల్వాయి సర్పంచ్ ఆలయ ప్రధాన పూజారి వీసం సమ్మయ్య తన బాల్యం నుండి జాతరను నిర్వహిస్తున్నారని అన్నారు. నేడు తెలంగాణ నుండే కాకుండా హైదరాబాద్ పట్టణం నుండి మొదలుకొని ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారని అన్నారు. ఈ జాతర ప్రాస్తవ్యాన్ని ప్రచారం చేయడంలో ముందుండాలని దానివల్ల గ్రామానికి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తున్నాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆలయ ప్రధాన పూజారి సమ్మయ్య భవిష్యత్‌లో జాతరను మరింత ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్ సర్పంచ్ లావుడియా లక్ష్మి, జోగనాయక్, మీడియా ఇన్‌చార్జి ఉట్ల పృథ్వీరాజ్ అజ్మీర సురేష్, జన్ను సుధాకర్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం

• తహసీల్దార్ అల్లం రాజకుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రస్తుతం ప్రతి రెవెన్యూ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా ఆయా ప్రాంతా రైతుల భూ సమస్యల పరిష్కారం జరుగుతుందని తహసీల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. శనివారం మండలంలోని మొట్లగూడెం పంచాయతీ ప్రాజెక్టు నగర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఇది చక్కటి వేదిక అన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతినిత్యం వ్యవసాయ పనులు తదితర పనులలో బిజీబిజీగా ఉంటున్న రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా ముమ్మరంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామపంచాయతీ రెవెన్యూ గ్రామాలను సదస్సులను పూర్తి చేయగా మరికొన్ని గ్రామాలలో త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. రైతులు సమస్యల పరిష్కారం కోసం సిద్ధంగా ఉండాలని సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి



• మండల పశువైద్యాధికారి తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి

పశువులన్నిటికీ టీకాలు వేయించాలని పశు వైద్యుల సూచనలు పాటించాలని, మండల పశు వైద్యాధికారి డాక్టర్ జె. తిరుపతి సూచించారు. శనివారం భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో సుమారు గత కొన్ని రోజుల క్రితం 30 పశువులను పిచ్చి కుక్క కరవడం జరిగిందన్నారు. దాని నివారణకు వాటికి టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. వాతావరణ మార్పులతో పశువులకు ఏదైనా రోగాలు గుర్తించినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంత గానో కషి చేస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ ప?థకాలను సద్వినియోగం చేసుకొని అభివద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ విజయ్, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ రైతులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా ఉంటా : శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్

నవతెలంగాణ-మంగపేట



ఆపదలో ఉన్న కుటుంబాలకు యువతకు అండగా ఉండి ఆర్థికంగా తోడవుతానని శ్రీరామకష్ణ సేవా ట్రస్టు చైర్మన్ బాడివ నాగ రమేష్ అన్నారు. శనివారం ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని చుంచుపల్లి, నరేందర్‌రావుపేట, నర్సింహసాగర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. నర్సింహాసాగర్‌కు చెందిన గుండ్ల లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెను పరామర్శించి వైద్యం ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరు పేదలకు, ఒంటరి మహిళలకు, వద్ధులకు. యువతకు చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన యువత శ్రీరామకష్ణ సేవా ట్రస్టులో పని చేసేందుకు ఉత్సాహం చూపగా వారికి ట్రస్టు నుండి స్వాగతం పలికి ఆహ్వానించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఇందారపు రమేష్, చిట్యాల రాజశేఖర్, కొమరం రవికుమార్, బోడ ప్రవీణ్, మునిగల మహేష్, చిక్కుల శ్రీకాంత్, ఓదెల సుదీర్, విష్ణు, మెహరాజ్, మంచాల నాగేంద్ర కుమార్, మంచర్ల వంశీ, వినోద్, మంచర్ల నరహరి, బెగారాజు, నిడదవోలు సాయి, మాటూరి ప్రశాంత్, బియ్యం నవీన్,యనాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

లక్ష ఖాతాలు ఓపెన్ చేయడమే లక్ష్యం...!

• పోస్టల్ ఎస్పీ వై.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మహాదేవపూర్

కొత్త వడ్డీ రేట్లతో లక్ష ఖాతాలను తెరవడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సెలవు రోజు ఆదివారం కూడా అన్ని పోస్టాఫీసులు తెరచే ఉంటాయని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ వై.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త వడ్డీ రేట్లను ప్రజలకు వర్తింపజేయాలనే సంకల్పంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసులు ఆదివారం తెరచే ఉంటాయని, ఆర్థిక చేయూ తనిచ్చే వివిధ పథకాలలో ప్రజలు చేరాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేవలం వివిధ ఖాతాలను తెరవడం కోసమే ఆదివారం పోస్టాఫీసులు ఓపెన్ చేస్తున్నామని, ఇతర కార్యకలాపాలేవి కొనసాగవని అన్నారు. ప్రజలు గమనించాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ -2023 ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన అంగన్వాడీ టీచర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరొచారు. ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కార్యదర్శి కుమ్మరి రాజకుమార్, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ పనిముట్లు పంపిణీ

నవతెలంగాణ-వాజేడు

వ్యవసాయ ఆధారిత పనిముట్లు, ఎరువులను వాజేడు పోలీస్ స్టేషన్ అవరణలో శనివారం అందజేశారు. వాజేడు మండల పోలీస్, సీఆర్పీఎఫ్ సీ/39 బెటాలియన్ అధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. బొల్లారం, మొరుమూరు,ఘణపురం, అరుణచలపురం గ్రామస్తులకు వ్యవసాయ ఆధారిత పనిముట్లు, వర్మి కంపోస్ట్ ఎరువు(30 బ్యాగ్స్) పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కొప్పుల తిరుపతి రావు, సురేష్, సిఆర్పిఎఫ్ డిఎస్పి సతీష్ కుమార్, సిఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్లు శేషయ్య,సైమన్, సివిల్ పోలీసులు సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



బాధితులకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-మంగపేట

అనారోగ్యంతో కార్పొరేట్ వైద్యం పొందిన మండలంలోని మల్లూర్, కొత్తపేట (చేరుపల్లి), కమలాపురం గ్రామాలకు చెందిన యర్రంగారి సౌమ్య, దారంరాజుల ధనలక్ష్మీ, అచ్చ వెంకన్నకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ శనివారం అందజేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ చొరవతో మంజూరైన చెక్కులను లబ్దిదారులు యర్రంగారి సౌమ్యకు రూ.33,500, దారంరాజుల ధనలక్ష్మికి రూ.25వేలు, అచ్చ వెంకన్నకు రూ.60వేల చెక్కు అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహాస్వామి దేవస్థాన పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం, కర్రీ శ్యాంబాబు, అచ్చ సత్యానారాయణ, సోయం ఈశ్వర్, చిట్టీమల్ల బాలకష్ణ, సాంబులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వందమంది ఓటర్లకు ఒక కార్యకర్త

నవతెలంగాణ-మహాదేవపూర్

పోలింగ్ బూత్‌ల వారీగా ప్రతి వంద మంది ఓటర్లకు బాధ్యుడిగా ఒక కార్యకర్తను నియమిస్తూ జాబితా సిద్ధం చేశామని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. శనివారం మహాదేపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రానున్న శాసన సభ సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, మండల యూత్ ప్రసిడెంట్ అలీం ఖాన్, టౌన్ ప్రసిడెంట్ కూరతోట రాకేశ్, మహిళా మండల అధ్యక్షులు ఓడేటి స్వప్న, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, బీఆర్ ఎస్ యూత్ టౌన్ అధ్యక్షులు రాజశేఖర్, మండల సీనియర్ నాయకులు బాపురావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ఎంపీడీఓ పరిశీలన

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని ఆదివారంపేట గ్రామపంచాయతీ పరిధి నర్సరీని శనివారం ఉపాధి హామీ ఏపీవోతో కలిసి ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు పరిశీలించారు. నర్సరీ లో విత్తనాలు నాటి పది రోజుల గడుస్తున్నా దాదాపుగా 30 శాతం మాత్రమే మొలకెత్తడంతో మరో రెండు రోజులు చూసిన తర్వాత వేరే విత్తనాలు నాటాలని సూచించారు. నర్సరీ లో మొక్కలకు ఉదయం, సాయంత్రం నీల్లు పట్టించాలని వాచర్, కార్యదర్శికి సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. పాఠశాలలో హాజరు శాతం తక్కువగా ఉండడంతో తల్లి తండ్రులతో మాట్లాడి విధ్యార్థులు ప్రతి రోజూ పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్ లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు



ఉచిత హెూమియో వైద్య శిబిరం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పిడిసిల్ల గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొగుళ్ళ పల్లి మిషనరీ హెూమియోపతి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ కేటి, సిస్టర్ శైలజ లు గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధులకు హెూమియో పతి ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరిన్ జస్ మాత్యు, ఫాస్టర్ విజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



లోప పోషణపై ట్రైనింగ్

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండలో శనివారం లోప పోషణ పిల్లల గుర్తింపుపై అంగన్వాడీ టీచర్లకు ట్రైనింగ్ ఇచ్చారు. హనుమకొండ ప్రాజెక్ట్ సీడీపీఓ కె మధురిమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ డి రాజ్యలక్ష్మి, వి రాజ్యలక్ష్మి, కవిత, వనజ, జ్యోతి, రమాదేవి, టీచర్లు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బేడ బుడగ జంగాలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం పునర్ ప్రతిష్ఠలో భాగంగా శనివారం మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం కుల సంఘం సభ్యులు తూర్పాటి రమేష్, కృష్ణ, నాగరాజు, గణేష్, సాంబయ్య, రవి, కోటయ్య, లక్ష్మణ్, రామచంద్రు, గుంశావలి, సంపత్, రాజు, ఎల్లస్వామి, సమ్మయ్య తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎమ్మెల్యే అరూరి రమేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు.







ఉరుసు ఉత్సవాలకు ఆహ్వానం



నవతెలంగాణ-మట్టెవాడ

వచ్చేనెల 13, 14 ,15వ తేదీలలో వరంగల్ తూర్పు నియోజకవర్గం కరీమాబాదులో జరిగే ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని ఉర్సు కరీమాబాద్ హజరత్ మాషుకి రబ్బాని దర్గా పీఠా దిపతి నవీద్ బాబాతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం జిల్లా కలెక్టర్ గోపి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానించారు. ప్రతి సంవత్సరం తూర్పు నియోజకవర్గంలో నిర్వహించే కరీమాబాద్ ఉర్స్ ఉత్సవాలకు ప్రజలందరూ ఆహ్వానితులేనన్నారు. ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ పురాన్, తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ జబ్బార్, ఎండి చాంద్ పాషా, మగ్దుం అహ్మద్, మష్క్ తహర్, దస్తగిరి, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు యాదగిరి

నవతెలంగాణ-కాశిబుగ్గ

జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఐ (ఎం)వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు అక్కినపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. వరంగల్‌లో పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లేబర్ కాలనీ 100 ఫీట్ల రోడ్డు నుండి వెంకట్రామ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అక్కినపల్లి యాదగిరి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2023-24 బడ్జెట్లలో పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. వరంగల్ నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమలు నెలకొల్పాలని ప్రభుత్వాలను కోరారు. నగరంలో వేలాదిమందికి ఉపాధి కల్పించిన ఆజంజాహీ మిల్లు 30 సంవత్సరాల క్రితం మూసివేయగా నాటినుండి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏఒక్క పరిశ్రమను నెలకొల్పిన పాపన పోలేదని మండిపడ్డారు. నగరంలో ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగాలు లేక ఆటో డ్రైవర్లుగా భవన నిర్మాణ కార్మికులుగా గుమస్తులుగా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వీరందరికీ పని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైల్వే బడ్జెట్ లో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి నిధులు కేటాయించాలన్నారు. నగరంలో రైల్వే, లెదర్, కాటన్ పరిశ్రమల పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్.కె పాషా, ఇల్లందుల అనిత, కంది రవి, భద్రయ్య, రవిరాకుల ప్రసంగి, నగేష్, కళావతి, మంజుల శాఖ కార్యదర్శులు జన్ను ప్రమోద్, జనగామ శ్రీనివాస్, బొంపల్లి అశోక్, జన్ను ప్రవీణ్, చెల్పూరి మల్లికార్జున్, సుస్మిత, చిన్నమల్లు, కల్పన, శైలజ, కొంరమ్మ, గౌరీప్రియ, తదితరులు పాల్గొన్నారు.

అదానీ ఒప్పందాలపై సమగ్ర విచారణకు సీపీఐ డిమాండ్

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు



నవతెలంగాణ-వరంగల్

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఆరెస్సెస్-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్ అనుకూల, బడా వ్యాపార అనుకూల విధానాల ఫలితంగా అదానీ, ఇతరులు జాతీయ,సహజ ఆస్తులను కొల్లగొడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు.శనివారం హనుమకొండలో సిపిఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పదేపదే ఎత్తిచూపుతోందని, అదానీ కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెట్టాలని ఎల్ఐసీ సహా ప్రభుత్వరంగ సంస్థలను మోదీ ప్రభుత్వం కోరిందన్నారు. ప్రస్తుతం ఓడరేవులు, విమానాశ్రయాలు, లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలపై అదానీ గ్రూప్ నియంత్రణ కలిగి ఉందని, మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ గ్రూప్ అకస్మాత్తుగా పెరగడం ప్రభుత్వం నుంచి లభించిన ప్రోత్సాహానికి నిదర్శనం అని అన్నారు. అదానీ గ్రూప్ అవకతవకల కారణంగా సగటు భారతీయ ఇన్వెస్టర్లు, ప్రభుత్వ రంగ సంస్థలు ఇప్పటికే భారీ నష్టాలను చవిచూస్తున్నాయన్నారు. అదానీ గ్రూపుకు చెందిన అన్ని ఒప్పందాలపై సమర్థులైన అధికారులతో సమగ్ర విచారణ జరిపి మరింత నష్టాన్ని నివారించాలని సిపిఐ డిమాండ్ చేసిందని, జాతీయ, సహజ ఆస్తుల దోపిడీకి కారకులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కొట్టెపాక రవిరవి తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల



నవతెలంగాణ-వరంగల్

ఇటీవల ఖిలా వరంగల్‌లో ఓ ప్రైవేట్ పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఒక బాలికపై సాంఘిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని శనివారం కిలా వరంగల్ చమన్ సెంటర్లో శోభ అధ్యక్షతన ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఐద్వ రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల, జిల్లా కమిటీ సభ్యులు ఠాకుర్ భవాని మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో అంటూ నిర్భయ నిధులను వెచ్చిస్తున్నా మంటూ, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం షీటీంలు వేశామంటూ చెప్పుకున్నప్పటికీ, దేశంలో రాష్ట్రంలో మహిళల పై రక్షణ పూర్తిగా విఫలమైందన్నారు. నిర్భయ చట్ట ప్రకారం కాలేజీ మెయిన్ గేట్ల వద్ద పోలీసు బలగాలను ఏర్పాటు చేయడం లేదన్నారు. ఘటన జరిగాక విచారణ తప్ప ఘటనలు జరగకుండా చర్యలు శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, భాగ్యలక్ష్మి, యాకలక్ష్మి, కమలమ్మ, శాంతమ్మ, వాణి, శారద, సులోచన,అనిత, లక్ష్మీకాంత తదితరులు పాల్గొన్నారు.

మృత దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని మనుబోతుల గడ్డ గ్రామ సర్పంచ్ వల్లెపు సోమయ్య తల్లి వల్లపు ఎల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెంచారు.సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ స్వగృహానికి చేరుకొని, భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే గారి వెంట ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మండల కో-ఆప్షన్ షేక్ మస్తాన్, సర్పంచులు సుమన్, భూక్య పద్మావతి వెంకన్న, పార్టీ ముఖ్యనాయకులు ఉన్నారు.



నియోజకవర్గంలో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే







నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రంగయ్య చెరువు ప్రాజెక్టుకు నీటని అందించే పంప్ హౌస్ మోటార్ల పనితీరును శనివారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. నల్లబెల్లి, ఖానాపురం మండల రైతులకు రెండు పంటలకు నీరు అందించడమే లక్ష్యంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ములుగు జిల్లాలోని రామప్ప చెరువు నుండి పంప్ హౌస్ మోటార్లను వినియోగించి రంగయ్య చెరువు ప్రాజెక్టుకు నీరును అందించడం జరుగుతుందని, నర్సంపేట నియోజకవర్గం రైతులకు రెండు పంటలకు నీరును అందించడం జరుగుతుంది. భారీ పైప్ లైన్ ద్వారా రంగా చెరువుకు నీటిని తరలించి అక్కడి నుండి పాకాల, మాదన్నపేట చెరువులను నింపే ఇరిగేషన్ సర్క్యూట్ మోటార్లను వాటి పనితీరును పరిశీలించారు. అనంతరం రంగా చెరువుకు నీటిని తరలించేందుకు నిర్విరామంగా నడుస్తున్న విద్యుత్ మోటార్ల వాటర్ ఇన్ టేకింగ్ కెపాసిటీని గమనించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మండల నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, బత్తిని శ్రీనివాస్, బానోతు సారంగపాణి, కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, పాలపు రాజేశ్వర రావు, ఉపేందర్ రెడ్డి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సీఈ విజయభాస్కర్, ఈఈ వెంకట కృష్ణారావు, డిఈ యశ్వంత్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు నిర్మాణ పనుల ప్రారంభం...

గ్రామాలలో సుందరంగా రూపుదిద్దుకుంటున్న సిసి రోడ్లు నిర్మాణ పనులు, మండలంలోని రుద్రగూడెం గ్రామంలో 40 లక్షల నిధులతో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 100శాతం సిసి రోడ్ల పనులను పూర్తి చేసుకున్న శుభ తరుణం అని అన్నారు. 150 కోట్ల నిధులు ఇంటర్నల్ రోడ్ల కొరకు మంజూరు చేయించడం జరిగిందని, మరో రెండు మూడు నెలల్లో 100శాతం అంతర్గత, లింకేజీ రోడ్లు పూర్తి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎమ్మెస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ద స్వప్న, మండల పార్టీ కన్వీనర్ ఉడు గుల ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీని వాస్ గుప్తా, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, పాలపు రాజేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మల్లాడి కవిత విజేందర్ రెడ్డి, మండల నాయకులు మల్లాడి సాంబ రెడ్డి, సూరయ్య, మాజీ సర్పంచ్ ఇంగ్లీ శివాజీ, అంబరకొండ రాజు, సొసైటీ డైరెక్టర్ మంద రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బైకానీ శివ కోటి, అబ్బు జయపాల్ రెడ్డి, ఇతర గ్రామాల సర్పంచులు, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అవాంతరాలను నియంత్రించాలి

నర్సంపేట : విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న అవాంతరాలను నియంత్రించే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎన్పీడీసీఎల్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వారం రోజులగా నియోజకవర్గ వ్యాప్తంగా యాసంగి వరి నాట్లు వేస్తున్నారని ఈ తరుణంలో విద్యుత్ సరఫరా విపరీతమైన డిమాండ్ ఉంటుందని,ఇందుకుగాను గుణంగా వ్యవసాయ పెంపు సెట్‌లకు సరిపడా నాణ్యమైన విద్యుత్‌ను అందించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక సమస్యలు ఉత్పన్నం అవుతున్న ప్రాంతాన్ని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేశామని, ఫలితంగా సరఫరాలో హెచ్చుతగ్గులను నివారించగలిగా మన్నారు.రెండు మూడ్రోజుల్లో సరఫరాలో ఆటంకాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే ఎన్పీడీసీఎల్ సీఎండీతో చర్చించామని తెలిపారు. యాసంగిలో సరిపడా విద్యుత్ సరఫరా చేయాలన్నారు.ఈ సమావేశంలో డీఈ ఎస్. సదానందం, ఏడీఈ అమ్రు నాయక్, చలపతిరావు, ఏఈలు శ్రీధర్, మచ్చ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



స్వయంకృషితో ఉన్నతస్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-కాజీపేట

ప్రతి విద్యార్థి స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదగాలని కార్గిల్ వార్ గ్రూప్ కెప్టెన్, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మాజీ పిఆర్‌ఓ జీజే రావు అన్నారు. కాజీపేట మండలం సోమిడిలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో జీజే రావు 1974లో పదవ తరగతి పూర్తి చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థిగా ప్రతి సంవత్సరం పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తున్నారు. 2019, 20, 21, 22 పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన 13 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సుధాకర్ అధ్యక్షతన శనివారం నగదు పురస్కారాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎంచుకున్న రంగంలో ఓటమిపాలవుతున్నామని నిరాశ చెందకుండా లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జీజే రావు సతీమణి పుష్ప, పూర్వ విద్యార్థులు వెంకటేశ్వరరావు, వీర ప్రకాష్, సుధాకర్, వీరబాబు, ఉపాధ్యాయులు సమత, అనిత, విద్యావతి, అరుణ, రమణ శ్రీ, రామకష్ట, జ్యోతిలక్ష్మి, సంధ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.



బస్తీ బడి పిల్లలను ఆదుకోండి

ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ - హన్మకొండ

సమాజంలో ఎంతో వెనకబడి ఉన్న సంచారజాతి కుటుంబాల పిల్లలను తమ వంతు సహాయం చేసి ఆదుకోవాలని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం హనుమకొండ న్యూ శాయంపేట పరిధిలోని సుజీత్ నగర్ బస్తీ కుటుంబాల పిల్లలకి దాతల ద్వారా పౌష్టికాహారం అందించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థన మేరకు నార్లపురం రాజు అనే సామాజిక వేత్త మంచి పౌష్టిక ఆహారం అందించడానికి ముందుకు వచ్చారని వారి కుమారుని జన్మదిన వేడుకలను బస్తీపడి పిల్లల మధ్యన చేసుకున్నారని అభినందించారు. నగరంలోని మానవతావాదులు తమ పిల్లల జన్మదినాలు కానీ వివాహ మహోత్సవాలు గాని ఇలాంటి పేద పిల్లల మధ్యన చేసుకుంటే వారికి అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంజుల, ఆదినారాయణ పలువురు దాతలు పాల్గొన్నారు.



ప్రమాదాల నివారణ పోలీసుల లక్ష్యం

సీఐ గణేష్ కుమార్

నవతెలంగాణ-ఆత్మకూర్

అతివేగం అజాగ్రత్త వల్ల జరుగుతున్న ప్రమాదాల నివారణే పోలీసుల లక్ష్యమని సీఐ తౌటం గణేష్ కుమార్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో జాతీయ రహదారి పై వాహనాల తనిఖీలను నిర్వహించి సీఐ మాట్లాడారు. మద్యం సేవించి వాహనం నడిపినా, సంబంధిత వాహన పత్రాలు లేకున్నా చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ రహదారి కావడంతో వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణ కోసం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామన్నారు. యువకులు అతివేగం,అజాగ్రత్తగా వాహనాలు నడుపుతున్నారని వారి పై దృష్టి సారించి కేసులు నమోదు చేస్తే భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగాలు రావన్నారు. యువత పోలీసులకు సహకరిస్తూ రోడ్డు భద్రతానిబంధనలు పాటించాలన్నారు. లేదంటే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ వాహనాల తనిఖీలలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



పైరవీ బదిలీలు ఆపాలి : యుఎస్‌పీసీ

నవతెలంగాణ-సుబేదారి

పైరవీ బదిలీలు ఆపి, జీరో సర్వీసు బదిలీలకు అనుమతి ఇవ్వాలని, ఎస్జీటీ, ఎల్పీ స్పౌజ్ బదిలీలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట యు ఎస్ పి సి హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియను అపహాస్యం చేస్తూ, రాజకీయ పలుకుబడితో చేస్తున్న వందలాది పైరవీ బదిలీలు నిలుపుదల చేయాలని, బదిలీల్లో కనీస సర్వీసు నిబంధనను తొలగించాలని, మిగిలిన ఎస్జీటీ, ఎల్పీ స్పౌజ్ బదిలీలను నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లేదన్నారు. ఏ విధమైన అక్రమాలకు తావులేకుండా బదిలీలు పారదర్శకంగా జరపాలని ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో సూచించిన ప్రభుత్వమే పైరవీ బదిలీలకు తెరలేపడం ఉపాధ్యాయుల్లో అశాంతికి కారణమౌతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలకు హామీ ఇచ్చిన విధంగా పైరవీ బదిలీలు నిలివేసి, ఉపాధ్యాయులు అందరికీ బదిలీల్లో పాల్గొనే అవకాశం ఇచ్చి వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని యూఎస్ పిసి రాష్ట్ర బాధ్యులు ఎం.తిరుపతి,ఎ.శ్రీనివాస్ రెడ్డి,ఆర్.రమేష్ డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో యూఎస్పిసి నాయకులు పి .రాజు, సత్యనారాయణ ,కే. శ్రీనివాస్, బి వెంకట్ రెడ్డి,జి. వెంకటేశ్వర్లు,ఏ. గోవిందరావు ,సదాశివరెడ్డి, ఎం. రఘుపతి,టి.సుదర్శనం , టి .కుమార్ ,కే. భోగేశ్వర్, కే. యాకయ్య,జి.అదిరెడ్డి,ఏ.సంజీవరెడ్డి,జి ఉప్పలయ్య,లక్ష్మయ్య, జి.నటరాజ, సదానందం,అబ్దుల్ అలీమ్ ,ప్రకాశ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనులను డీపీఓ పర్యవేక్షణ

నవతెలంగాణ- దామెర

దామెర మండలంలోని పులుకుర్తి కో గీలవాయి గ్రామాలలో జరుగుతున్న మన ఊరు మనబడి అభివృద్ధి పనులను డీపీఓ జగదీశ్వర్ శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్. ఎంపీడీవో వెంకటేశ్వరరావు. ఎంపీ ఓ యాదగిరి. ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ఆయుష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ బస్టాండ్ రోడ్డులో శనివారం ఆయుష్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయుష్ మల్టీ స్పెషాలిటీ డాక్టర్స్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో హైదరాబాద్ తరహాలో అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వేములశ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ తరహాలో మన వరంగల్లో హాస్పటల్‌లో ఉండడం ఆనందంగా ఉందన్నారు. దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ హాస్పిటల్స్ యజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేడు బలమైన సైనిక శక్తిగా మారిన భారత్

పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫీల్డ్ మార్షల్ కరియప్ప వేసిన పునాదులతోనే భారత్ నేడు బలమైన సైనిక శక్తిగా మారిందని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ చంద్రమౌళి అన్నారు. వడ్డేపల్లి పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో శనివారం ఫీల్డ్ మార్షల్ కరియప్ప 124వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్సిసి 8వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చంద్రమౌళి పాల్గొని కరియప్ప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరించారు. కరియప్ప చరిత్ర నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం జాతీయ స్థాయిలో ఉత్తమ ఎన్సిసి అధికారిగా అవార్డు వచ్చిన సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి రామకష్టారెడ్డి, డాక్టర్ కల్పన , యు వినయ్ కుమార్ మరియు ఎన్సిసి క్యాడేట్స్ సీనియర్ అండ్ ఆఫీసర్ అవంతి, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సహకార ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-నెక్కొండరూరల్

ప్రాథమిక సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు మోడెం సురేష్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ భద్రత హెచ్ఆర్ పాలసీ అమలు పరచాలని కోరుతూ డిసిఓ సంజీవరెడ్డి సంఘ నిర్మాణములను, తీర్మానములను శనివారం పిఎసిఎస్, ఎఫ్సిఎస్, ఎంఓయులను సంఘాల అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మోడెం సురేష్ శనివారం అందించారు. కార్యక్రమంలో ఆడిట్ ఆఫీసర్ వాల్యా నాయక్, అసిస్టెంట్ రిజిస్టర్లు రఘురాం, శ్రీనివాస్, నాగ నారాయణ, కీరునాయక్, సుమలత, ప్రధాన కార్యదర్శి చింతకాయల సురేష్, యూనియన్ కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు, సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

గుమస్తాల సంక్షేమానికి కృషి : రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తున్న గుమస్తాల సంక్షేమానికి, భద్రతకు తమ వంతుగా తగిన కృషి చేస్తామని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి అన్నారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో శనివారం వరంగల్ గ్రేయిన్ మార్కెట్ గుమస్తా కార్మికుల మహాసభ సంఘం అధ్యక్షుడు ఇనుముల మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి బివి రాహుల్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారుల గుమస్తాల ఒప్పందం ప్రకారం ప్రతి రెండేళ్లకోసారి వేతనాలు పెంచుతున్నామన్నారు. గుమస్తాలకు వైద్య పరంగా, ఈఎస్ఐ, పిఎఫ్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు తగిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లే సంపత్,ఈసీ మెంబర్ కంచ సంపత్, ప్రతినిధులు లింగారెడ్డి, చింతలపల్లి వీరరావు, వెంకన్న, గోపాల సత్యం, గ్రేడ్ 2 కార్యదర్శి బియాబాని, గుమస్తాల సంఘం నాయకులు సులుగం వేణుగోపాల్, పుప్పాల రాజేందర్, ముత్తినేని శ్రీనివాస్, ఎల్లయ్య కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీపీ విద్యార్థి దివ్యకు ప్రథమ బహుమతి



నవతెలంగాణ-రాయపర్తి

పర్వతగిరి మండల కేంద్రంలో 900 సంవత్సరాల క్రితం కాకతీయుల కాలం నాటి పర్వతాల శివయ్య దేవాలయం పునఃప్రారంభం సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని తిర్మలాయపల్లి కేజీవిపి విద్యార్థి టి. దివ్యకు ప్రథమ బహుమతిగా రూ.10 వేల క్యాష్ గెలుపొందినట్లు కెజిబిపి ప్రిన్సిపాల్ కవిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దివ్యకు ఉపాధ్యాయుల బృందం సన్మానించి అభినందనలు తెలిపారు.

విద్యుత్ అంతరాయంతో రైతన్నల అష్టకష్టాలు

ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్



నవతెలంగాణ-సంగెం

24 గంటల నిరంతర విద్యుత్ ప్రభుత్వ హామీతో రైతన్నలు యాసింగిలో మొక్కజొన్న సాగుచేస్తున్న తరుణంలో విద్యుత్ అంతరాయంతో రైతులు అయోమయానికి గురవుతూ..? పెట్టిన పెట్టుబడి నేలపాలేనా..?అని ఆలిండియా కిసాన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలో ఏఐకేఎఫ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కామ్రేడ్ గోనె రామచంద్రు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ హాజరై మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి కరెంటు కోతలు గంటకోసారి కరెంట్ పోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఒకపక్క యాసింగి సందర్భంగా అనేక ఎకరాలకొద్దీ మొక్కజొన్న, వరి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. ఈ పంటలకు తగినంత నీరు కావాల్సి ఉంది. కానీ రైతన్నలు పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చే సమయంలో కరెంటు కోతలతో ఈ పంటలు పూర్తిగా పండుతాయా..? లేదా..? అని మనోధైర్యం లేక ఆవేదన చెందుతున్నారని అన్నారు. విద్యుత్ అధికారులను అడిగితే మా దగ్గర ఏం లేదంటూ పై అధికారులు ఎట్లా చెప్తే అట్లా వినాలంటూ సమాధానం చెబుతున్నారు.ఇదేవిధంగా కరెంటుకోతలు జరుగుతే పంట పూర్తిగా ఎండిపోయే అవకాశం ఉందని, ఈ కరెంటు కోతలకు వ్యతిరేకంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులందరూ సమీకరించి విద్యుత్ సబ్ స్టేషన్‌ల ముందు ధర్నాలు చేస్తామన్నారు. ఈ ధర్నాలకు ప్రభుత్వం, విద్యుత్ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా మేల్కొని ప్రభుత్వం రైతులకు సరైన విద్యుత్ను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రౌతు శ్రీను, ఎనబోతుల సాంబయ్య, సోమిడి రవి, రాజేందర్, వెంకన్న, తదితర రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సొసైటీ స్థలాలు కేటాయిస్తాం

మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కాకతీయ, ఏకశిలా జర్నలిస్టుల హౌసింగ్ కోపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వం కేటాయించిన భూమిని సత్వరమే సొసైటీలకు ఇప్పిస్తానని రాష్ట్ర ఆర్థిక వైద్య శాఖ మంత్రి టి హరీష్ రావు హామీ ఇచ్చారు. శనివారం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల తనిఖీ, విలేకరుల సమావేశం అనంతరం మంత్రి హరీష్ రావును కాకతీయ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, కార్యదర్శి సోమ నరసయ్య, ఉపాధ్యక్షులు రమేష్ బాబు,ఏకశిలా సొసైటీ ప్రతినిధులు అనిల్ కుమార్, బిఆర్ లెనిన్ లు కలిసి వినతి పత్రం అందజేశారు. రెండు సొసైటీల ఫైల్స్ సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖలో పెండింగ్ ఉన్న విషయాన్ని మంత్రికి పూర్తిగా వివరించారు. వారం రోజుల్లో రెవెన్యూ సెక్రెటరీ రాగానే హైదరాబాద్ కు ఇద్దరు వస్తే పని చేసి పెడతానని మంత్రి హరీష్ రావు స్పష్టంగా చెప్పారు. మీరు హైదరాబాద్‌కు వచ్చి పని చేసుకోండి,వరంగల్ జర్నలిస్ట్ సొసైటీలకు స్థలం ఇప్పించడం తమ ప్రభుత్వ బాధ్యత అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

మేల్ హెల్త్ అసిస్టెంట్ల వినతి...

మెడికల్ అండ్ హెల్త్ విభాగంలో కాంట్రాక్ట్ విధానంలో విధులు నిర్వర్తిస్తున్న మేల్ హెల్త్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేయాలని శనివారం వరంగల్‌లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలసి యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకుడు వి.వెంకటస్వామి, జిల్లా నాయకులు డి.శ్రీనివాస్, రంజిత్, సంతోష్, ఇంద్రారెడ్డి, కే.హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావును కలిసిన బీరవెల్లి భరత్‌కుమార్ రెడ్డి



నవతెలంగాణ-గూడూరు

వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన మంత్రి హరీష్ రావును బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ భాస్కర్, రైతు విమోచన కమిషనర్ చైర్మన్ నాగూర్ల వెంకన్న, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం మండలంలోని రామవరం గ్రామానికి చెందిన ఈ నరసయ్యకు 11,000లు, శ్రీనివాస్‌కు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందుల శిరీష మల్లేష్ ఎంపీటీసీ చెంచు మణెమ్మ రాజిరెడ్డి, సిఎస్ వైస్ చైర్మన్ సోమరాములు, వార్డు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గిరిజనులు సహకరించాలి

సకల సౌకర్యాలు కల్పిస్తామంటున్న అధికార బృందం

నవతెలంగాణ-గూడూరు

అడవిలో చుట్టూగుట్టల మధ్య జీవనం కొనసాగిస్తున్న ఆదివాసి ఏజెన్సీ గ్రామాన్ని తరలించేందుకు గిరిజనులు సహకారం అవసరమని, ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని గ్రామాన్ని మరోచోటకు తరలించేందుకు సకల ఏర్పాట్లు చేస్తామని దొరవారి తిమ్మాపూర్ గిరిజనులతో మహబూబాబాద్ ఆర్డిఓ కొమురయ్య, డివిజనల్ అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ అన్నారు. గూడూరు మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ పరిధిలోని అత్యంత మారుమూల ఏజెన్సీ గ్రామమైన దొరవారి తిమ్మాపురంని శనివారం అధికారుల బృందం సందర్శించింది. గత కొన్ని రోజులుగా దొరవారి తిమ్మాపురం ఏజెన్సీ గ్రామాన్ని తరలించాలని ప్రయత్నంలో భాగంగా ఇప్పటికే పలుమార్లు రెవిన్యూ అటవీశాఖ అధికారుల బృందం సందర్శించారు. ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని, సహకరించాలని గిరిజనులను కోరారు. మండలంలోని పలుచోట్ల కోల్పోతున్న వ్యవసాయ భూములను, నివసిస్తున్న గృహాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు గిరిజనులు సహకరించాలని కోరారు. కొందరు తిరస్కరించినప్పటికీ కొందరు సమూహంగా సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. రెవిన్యూ విలేజ్‌గా దొరవారి తిమ్మాపురం ఉన్నప్పటికీ గ్రామాన్ని తరలించేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు కనబడుతుంది. ఈ సందర్శనలో గూడూరు తాసిల్దార్ అశోక్ కుమార్, ఎస్సై దిలీప్‌లు ఉన్నారు.

లేఔట్లకు అనుమతులు తప్పనిసరి

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

లేఅవుట్‌లకు అనుమతులు తప్పనిసరి పొందాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. శనివారం మున్సిపల్ ఏఈ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పలు అనుమతి లేని వెంచర్లను పరిశీలించారు. అన్నారం రోడ్‌లో అక్రమంగా వెంచర్ చేస్తున్న నిర్వాహకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ టీఎస్ బిపాస్ నందు ఆన్లైన్లో పర్మిషన్ పొందిన తర్వాతనే వెంచర్లను ప్రారంభించాలని, రెండు రోజుల్లోగా ఆన్లైన్లో పర్మిషన్ అప్లై చేసుకోవాలన్నారు. పర్మిషన్ వచ్చిన తర్వాతనే అమ్మకాలు గాని, కొనుగోలు గాని చేయాలన్నారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించిన యెడల అట్టివారిపై మున్సిపల్ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళా జిల్లా సదస్సు జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్




నవతెలంగాణ-బయ్యారం

వివిధ విభాగాల్లో పని చేస్తున్న శ్రామిక మహిళ హక్కుల పరిరక్షణ కోరుతూ ఆదివారం మహబూబాబాద్ సిఐటియు ఆఫీసులో జరిగే శ్రామిక మహిళా జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని వేజేళ్ల సైదులురావు భవనంలో వెన్ను మోహన్ అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలు రోజులో 5 గంటల పాటు వేతనం లేని సంరక్షణ పనులు మహిళలు చేస్తున్నారని తెలిపారు. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వేతనం, గౌరవం విషయాల్లో వివక్షత, అవమానాలకు గురవుతున్నారన్నారు. నేడు జరిగే జిల్లా సదస్సులో శ్రామిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారే కాని సంక్షేమానికి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని లేని యెడల చలో హైదరాబాద్, చలో ఢిల్లీకి కార్మికులు తరలి వస్తారని హెచ్చరించారు. ఈసమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, యస్.కే లతీఫ్, ఆదిశేషులు, ఉపేంద్ర, మల్లికాంబ, తరాల స్వప్న, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-తొర్రూరు

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన నోద హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్యం కోసం గతంలో హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు వరంగల్, ఖమ్మం వంటి నగరాలకు వ్యయ ప్రయాసల కోర్చి వెళ్లాల్సివచ్చేదని, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ కార్పోరేట్ స్థాయి వైద్య సౌకర్యం అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని, వైద్యసేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, రవీందర్ మాలోత్, డాక్టర్ పద్మ, ఏఎంసీ చైర్మన్ శాంత, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసు మర్తి సీతారాములు, స్థానిక కౌన్సిలర్ కొలుపుల శంకర్, అమ్మాపురం ఎంపిటిసి ముద్దం విక్రమ్ రెడ్డి, ఆర్ఎంపి యూనియన్ మండల అధ్యక్షుడు గొడిశాల నవీన్, నోద ఆసుపత్రి నిర్వహకులు మాలోత్ విజయ్ నాయక్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

30న జర్నలిస్టులకు ప్రత్యేక కంటి వెలుగు శిబిరం

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

జర్నలిస్టులకు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఈనెల 30న కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నంబర్ 21లో ఏర్పాటు చేసే ఈ శిబిరాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పట్టణ సుందరీకరణ పనులను పూర్తి చేయాలి

మిర్చి రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి - బదిలీలు, పదోన్నతుల్లో నిబంధనలు పాటించాలి - అధికారులకు కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

రెడ్ చిల్లి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లకి ఏర్పాట్లు చేయాలని, జనగామ పట్టణ సుందరీకరణ పనులు, గ్రీనరీ, రోడ్ల విస్తరణ తదితర మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో ప్రభుత్వ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని,పాలకుర్తి వల్మిడి టూరిజం అభివృద్ధి పనులు వేగంపెంచాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఆయన జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలు, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోని రెడ్ చిల్లి సాగు చేస్తున్న రైతులకు ఇబ్బందులు లేకుండా సాగు చేసిన మిర్చిని కొనుగోలు చేసేందుకు సెర్ప్, లింప్ ప్లాంట్ ఒప్పందం మేరకు వాటి ద్వారా మార్కెటింగ్ ఎగుమతులు చేయాలని అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సహకార సంస్థతో పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని స్వయం సహాయక మహిళల ఉపాధి ఉద్యోగ అవకా



శాల కోసం ఉచిత కొట్టు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమాల ద్వారా 3000 మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే 10 శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ పొందుతున్న స్వయం సహాయక మహిళా బృందాలు శిక్షణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చిన్న పట్టణాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తూ పట్టణాల సుందరీకరణ పనులు చేయుటకు ముందు ఉండడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగానే పట్టణంలోని హైదరాబాదు-హన్మకొండ రోడ్డు, సూర్యాపేట-సిద్దిపేట రోడ్డులో విస్తరణ వివిధ అభివృద్ధి పనులు, లైటింగ్ చేపట్టామని, జనగామ పట్టణ జంక్షన్‌లో ఏర్పాటు చేయబోయే సుందరీకరణ పనులు వేగం పెంచాలని, పట్టణంలో గ్రీనరీ పెంపొందించాలని, ఐలవ్ జనగామ అనే సింబల్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

నిబంధనలు కచ్చితంగా పాటించాలి...

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులలో ప్రభుత్వ సూచన మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆన్లైన్ పద్ధతి ద్వారా నూతనంగా పదోన్నతులు బదిలీలు చేయుటకు జాబితా ప్రదర్శించామని, సీనియార్టీ ప్రకారం 70 శాతం, 30శాతం రేషియో ప్రకారం పూర్తిగా పారదర్శకంగా ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు కమిటీని ఏర్పాటు చేసి ప్రక్రియ చేపడతామన్నారు. మహాశివరాత్రి పర్వదినం నాటికి భక్తుల సౌకర్యార్థం పాలకుర్తి దేవాలయ అభివృద్ధి పనులు, కళ్యాణ మండపం, రోడ్ల విస్తరణ,గ్రీనరీ, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రామ్ రెడ్డి, డిపిఓ వసంత, డిఏఓ వినోద్ కుమార్, టూరిజం అధికారి గోపాలరావు, డిఇఓ రాము, మున్సిపల్ కమిషనర్ రజిత, డిఈ చంద్రమౌళి, ఆర్అండ్‌బి హుస్సేన్, జిల్లా పరిశ్రమల అధికారి రమేష్, డిఎం మార్కెటింగ్ నాగేశ్వర శర్మ, ఏపిడి నూరుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఫిబ్రవరి 23న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా - ఏఐ పీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న

నవతెలంగాణ-తొర్రూరు

దేశవ్యాప్తంగా కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముంజంపల్లి వీరన్న అన్నారు. శనివారం స్థానిక సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సుమారు 10 కోట్ల మంది ఉన్న వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టాన్ని తీసుకురావాలని చేస్తున్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని



ఆరోపించారు. జీవితాంతం వ్యవసాయ రంగంలో పని చేసిన కూలీలకు 60 ఏళ్లు వచ్చిన గుర్తింపు కార్డు కనీస పెన్షన్ లేకపోవడం చాలా అన్యాయమని అన్నారు.జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పథకంలో జాబ్ కార్డులకు ఆధారాలు సంధానం పేరుతో కార్డులు తగ్గిస్తూ కూలీలను ఆధారం లేని వాళ్ళుగా మార్చుతున్న కుట్రలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రతికూలికి 600 రూపాయలు వచ్చే విధంగా కనీస ఎనిమిది గంటల పనిని అమలు చేయాలని, 365 రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఫిబ్రవరి 23న కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా

పలు రైతాంగ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఫిబ్రవరి 23న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు జరుగు ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఉమ్మ గాని సత్యం, జిల్లా అధ్యక్షులు బండ పల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఇరుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా దళిత బంధు ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

దళిత బంధు కోసం కేటాయించిన 17700 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేసి రాజకీయాలకి అతీతంగా అర్హులందరికీ అధికారుల ద్వారా అమలు చేయాలి అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి డిమాండ్‌లి డిమాండ్ చేశారు. మహబూబాబాద్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ప్లే కార్డులతో ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ వినతిపత్రం అందజేశారు. చీపిరి యాకయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. 2022 సంవత్సరం



లో దళిత బంధు కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 17,700 కోట్లు కేటాయించి, ప్రతి నియోజకవర్గానికి 1500 మంది లబ్ధిదారులను గుర్తిస్తామని, ఆ తర్వాత 500 మందికి కుదించి ఆ తరువాత 200 మంది అని చర్చ కొనసాగుతుంది. ఎంపిక ఎమ్మెల్యేల ఆధీనంలో దళిత బంధు ఉంది. దీనివలన అర్హులైన నిరుపేదలకు నీరు గారి అవకాశం ఉంది పైన పేర్కొన్న నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2023 సంవత్సరానికి బడ్జెట్లో ప్రతి నియోజకవర్గానికి 5000 మందికి దళిత బంధు వర్తించేలా బడ్జెట్లో నిధులను కేటాయింపు జరగాలని, దళిత బంధు ఎంపిక విషయంలో రాజకీయాలకి అతీతంగా గ్రామసభల ద్వారా అధికారులతో నేరుగా అమలు చేయాలని రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చీపురి యాకయ్య, మందుల మహేందర్ చింత ఎల్లయ్య, శేషం బిక్షం, మచ్చ వెంకటేశ్వర్లు, సువర్ణపు ముత్తయ్య, డి. ఫణీందర్, పూల సురేష్, చేపూరి గణేష్, పిట్టల ఉపేందర్, మంగ్యా నాయక్, ఖాదర్ బాబా, ఇమ్రాన్ బేతమల్ల వెంకటాద్రి, సిలువేరు వెంకటేశ్వర్లు ఎం. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్

నవతెలంగాణ-జనగామ

జిల్లాలో అస్తవ్యస్తంగా వ్యవసాయ విద్యుత్ సరఫరా వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయానికి అవసరమైన నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తుందని, వ్యవసాయ సీజన్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 12 గంటలు విద్యుత్ సరఫరా చేసి గత నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది అని అన్నారు. జనగామ జిల్లాలో ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు వైరస్, తెగుళ్ల వల్లన పంటలు దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో రబీ సీజన్లో అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న, వరి పంటలు వేశారని అన్నారు. వీటికి తోడు మిర్చి పంట ఉందని అధిక సాగు నీరు అవసరం ఉన్న నేపథ్యంలో కరెంట్ సరఫరా రైతులకు, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కోతలు విధించడంతో పాటు రాత్రి సరఫరా చేయడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా నిరంతరం పగటి పూట సరఫరా చేయాలని కోరారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా సబ్ స్టేషన్, డిఈ, ఎస్‌సి కార్యాలయాల ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల పై కూడా ఉంది

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బానోతు రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అధ్యాపకులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల పై కూడా ఉందని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బానోతు రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకునాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. డిగ్రీ ఉత్తమ మార్కులతో పాసైన తర్వాత అన్ని జాబులకు అర్హత లభిస్తుందని తెలిపారు. డిగ్రీతో సివిల్ సర్వీస్ పరీక్షలు రాసి కలెక్టర్ జాబ్ పొందే అవకాశం ఉందని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల్ని సక్రమమైన మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. పిల్లల ప్రవర్తన గమనించాలని, సెల్ ఫోన్ల వినియోగంపై నియంత్రణ ఉంచాలని కోరారు. నంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్, నాక్ ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆడెపు వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలు రెగ్యులర్ నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ డి.సునీత, డాక్టర్ పి.రోహిణి, తిప్పని వెంకన్న, డాక్టర్ అంజు ఆరా, జి.విజయ్, ఎస్.రాధిక, కే.రజిత, టి.శారద, కృష్ణవేణి, వి.సోమేశ్వర్, నగేష్ బాబు, జి.రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, స్వర్ణ, డాక్టర్ చంద్రమౌళి ఇతర బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



నేడు తాళ్లూరి నరసింహారావు 9వ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల

సిపిఎం సీనియర్ నాయకులు, ప్రజా ఉద్యమ నాయకుడు తాళ్లూరి నరసింహరావు(నర్సయ్య) 9వ వర్ధంతి కార్యక్రమాన్ని నేడు బుద్దారం చౌరస్తాలో నర్సింహరావు స్థూపం వద్ద నిర్వహించనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుద్దారం గ్రామానికి చెందిన నరసింహరావు ధనిక కుటుంబంలో పుట్టినప్పటి పేద, బడుగు బలహీన, దళిత, గిరిజన ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారు. బుద్దారం ప్రాంతంలో సిపిఎం రాజ్యసభ సభ్యులు యలమంచిలి రాధాకృష్ణ మూర్తి నిధులతో పాకాల ఏటిపై లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం చేపట్టడానికి కృషి చేసి ఈ ప్రాంత రైతుల పంటలకు సాగునీరు అందించేందుకు తన వంతు పాత్ర పోషించారు. బుద్దారం, బుద్దారం తండా, వెంకటాపురం ప్రాంతాలలో భూ పోరాటాలు,ఇండ్ల స్థలాలకు పోరాటాలు నిర్వహించి దళిత, గిరిజనులకు సాగు భూమి, ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో నర్సయ్య పాత్ర మరువలేనిదని, పంచాయతీలో పింఛనులు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి తదితర సమస్యలపై ప్రజలను సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయాలకు వెళ్ళి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి ముందుండే వారని, తుది శ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా ఉంటూ జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన నర్సయ్య భౌతికంగా బుద్దారం ప్రాంతంలో లేనప్పటికీ ఆయన చేసిన పోరాటాలు, ప్రజ సేవలు ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు అనునిత్యం గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న ఈ వర్ధంతి సభలో పార్టీ మండల, శాఖ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ఈప్రాంత పరిసరాల ప్రజలు అధిక సంఖ్యలో హజరై జయప్రదం చేయాలని కోరారు.

ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను రద్దు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయుల అక్రమ, అవినీతి, దొడ్డి దారి బదిలీలను రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టి డిఇఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యుఎస్‌పిసి రాష్ట్ర నాయకులు ఎస్.మల్లారెడ్డి, ఎస్.కవిత మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వ చాలా కాలం తరువాత దిగొచ్చి ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్ విడుదల చేసినప్పటికి కౌన్సిలింగ్ ద్వారా కాకుండా అక్రమంగా రాజకీయ పలుకుబడితో, ముడుపులు తీసుకుని అక్రమంగా, దొడ్డిదారిన చెక్ స్లిప్ బదిలీలు చేయడం సిగ్గు చేటని, సాధారణ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, అందరికీ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు చేపట్టాలని, ఇప్పటివరకు జరిగిన అక్రమ బదిలీలను రద్దు చేయాలని, ఇక ముందు జరుగకుండా నిలిపి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం, విష్ణు వర్ధన్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భాస్కర్, టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంజీవ, రమేష్, విష్ణువర్ధన్, విద్యాసాగర్, శ్రీనివాస్, గోవర్ధన్, రమేష్, రాజు, వెంకట్, వెంకటేశ్వర్లు, భీముడు, శ్రీనివాస్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయజిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో నెల్లికుదురు మండల గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీవో శేషాద్రికి సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు సమ్మెట రాజమౌళి సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు పని భారం పెంచడంతో కారోబార్లు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అయినప్పటికీ నిధులు నిర్వహిస్తున్నారని, వారికి ఇచ్చే వేతనాలు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నారని, కనీసం ప్రభుత్వం ఐదు నెలల నుండి జీతాలు చెల్లించకపోవడంతో వీరికి ఇల్లు గడవక గ్రామపంచాయతీ కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన జీవో ఒకటో తారీకు నుండి 5వ తారీఖు వరకు జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు రావలసిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఆదివారం సెలవు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిటీ వేసుకోవడం జరిగింది తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల తాత్కాలిక కమిటీ కన్వీనర్‌గా బొల్లం ఎల్లయ్య, కో కన్వీనర్‌గా వేల్పుల నరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల తిలక్, ముంజపెల్లి యాకన్న, మయ్య రాంబాబు, హెచ్.వెంకటమ్మ, అంకం నిర్మల, జంగ శీను, హెచ్.మల్లయ్య, హెచ్.వెంకన్న,బిట్ల వెంకన్న, వెల్తురు కృష్ణ, కొండ సైదులు, జంగిలి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన స్థలంలోనే పునర్నిర్మించాలి

కేజీకేఎస్ డిమాండ్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని నమిలిగొండ గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్లు గీతా కార్మిక సంఘం భవనం నెలకొల్పడానికి నిర్మించిన గద్దెను, పట్టణ ప్రగతి పేరుతో అకారణంగా తొలగించిన గద్దెను అదే స్థలంలో పునర్నిర్మించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు మాచర్ల రఘు, రాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కల్లుగీత సంఘాలకు, గౌడ సంఘం పెద్దలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు గద్దెను కూల్చడం దారుణమన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఒక మహానుభావుని విగ్రహ గద్దె కూల్చడం బాధాకరమని, గౌడ కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. తొలగించిన చోటే గద్దెను నిర్మించాలని లేని యెడల గీత కార్మికులు, గౌడ సంఘాలు, బహుజన సంఘాలను ఏకం చేసి గద్దె నిర్మించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పులి యాకయ్య, ఉపాధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ, కోశాధికారి కోల తిరుపతి, కార్యదర్శి తాళ్ళపల్లి తిరుపతి, పులి శ్రీనివాస్, సాయిలు, క్రిష్ణ, బిక్షపతి, రాజు పాల్గొన్నారు.

ధర్మశాస్త్ర దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలో ధర్మశాస్త్ర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం పంబారట్టు ఉదయం 6 గంటలకు అష్ట దివ్య గణపతి హెూమం, ఉత్సవ బలి, నగర సంకీర్తనలో పంబారట్టులో ఊరేగింపులో ఎంపీపీ ఓలం చంద్రమోహన్ వారి సతీమణి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ కేసముద్రం పట్టణంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతో చూడాలని, పాడిపంటలు పశుసంపాదలన్నీ కూడా ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆయన స్వామివారిని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, కేసముద్రం విలేజ్ సర్పంచ్ ఎనమల ప్రభాకర్, ఆగే వెంకన్న మంజుల ఎంపిటిసి, సట్ల వెంకన్న కేసముద్రం విలేజ్ ఎంపీటీసీ, కొమ్ము రాహుల్ స్వాతి కేసముద్రం విలేజ్ ఎంపీటీసీలు తదితరులు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి ఆదేశాలతో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం చేసినట్లు జిల్లా కో-ఆర్డినేటర్ తేజావత్ మోహన్ తెలిపారు. విద్యార్థులు ఆధార్ కార్డులో సవరణలకు ఇదొక చక్కని అవకాశమని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆధార్ ఆపరేటర్ శ్రీపతి మహేష్, ఇంచార్జీ హెచ్ఎం కర్నాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సంజీవ రావు, కిషన్ రెడ్డి, చంద్రమోహన్, రుద్రమ దేవి ఉమ, యాకన్న, రమేష్, సందీప్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎస్టిఐగా రజిత బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ ఆర్టీసీ డిపో ఎస్టిఐగా జి రజిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీసీ డిపోలో గతంలో ఎస్టిఐగా పనిచేసిన బోయేజ్ కుమార్ పదోన్నతి పై కరీంనగర్ ఆర్టీసీ డిపోకు బదిలీపై వెళ్లడంతో, ఖమ్మం ఆర్టీసీ డిపోలో ఎస్టిఐగా పనిచేస్తున్న రాధిక బదిలీపై తొర్రూర్ ఆర్టీసీ డిపోకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ డిపోను లాభాల బాటలో నడిచింది, డిపో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



బావురుగొండను సందర్శించిన జిల్లా విద్యుత్ అధికారి జె.నరేష్



నవతెలంగాణ-గంగారం

గంగారం మండలంలోని బావురుగొండల లో శనివారం నాడు మహబూబాబాద్ జిల్లా విద్యుత్ అధికారి జె.నరేష్ మండలంలోని గిరి వికాస పథకం కింద మంజూరైన బోరుబావుల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో విద్యుత్ వినియోగం వల్ల ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈసం నారాయణ ప్రొఫెసర్ నరేష్‌ను ఎస్సీ, బారుకొండ గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.విజయ్‌కుమార్ డిఈ, బి.కిషోర్ ఏడిఈ, డి.సురేష్ ఏఈ, ఆర్.అనిల్ కుమార్ సబ్ ఎఈ, సర్పంచ్ ఈసం సమ్మయ్య, ముడిగ లక్ష్మీనారాయణ, వజ్జ సారయ్య, ఈక వజ్జయ్య, సుంచు లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో బొడ్రాయి ప్రతిష్టాపన

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండలంలోని కల్వల గ్రామంలో ఫిబ్రవరి 14, 15, 16, 17 తేదీలలో బొడ్రాయి ప్రతిష్టాపన చేయాలని తేదీలను ఖరారు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన బొడ్రాయి నిర్మాణ పనులకు, ముత్యాలమ్మ, ధ్వజస్తంభం, యాగశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంట సంజీవరెడ్డి, బొడ్రాయి కమిటీ కన్వీనర్ పెరమానుల ఎల్లగౌడ్, కమిటీ సభ్యులు చింతనూరి వెంకన్న, లింగాల పిచ్చయ్య, పెరటి వెంకట రామ నరసయ్య, మోడం రవీందర్ గౌడ్, ఏదునూరి శ్రీనివాస్, గంట బాలకష్టారెడ్డి, మూరగుండ్ల అనంత రాములు, సింగంశెట్టి ఏకాంతం, మాందాటి వెంకటరెడ్డి, గండి శ్రీనివాస్, కూన భద్రాద్రి,కొంతం శ్రీనివాస్,బొడ్డు బిక్షం,పులిగిల్లగుట్టయ్య,కొమురయ్య,గట్టయ్య పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-జఫర్‌గడ్

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని సర్పంచ్ తాటికాయల అశోక్ పేర్కొన్నారు. మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు దికొండ నరసింహారావు, సెక్రటరీ అనంతుల కుమారస్వామి, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ముస్కు భాస్కర్ రెడ్డి, సహకారంతో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను శనివారం సర్పంచ్ తాటికాయల అశోక్ విద్యార్థులకు అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని మంచి లక్ష్యంతో సాధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలపడంజరిగింది.క్రమశిక్షణతో చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరుతెచ్చి, ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యారా నీలమ్మ సోమిరెడ్డి,ఎస్ఎంసి చైర్‌పర్సన్ యరా మంజుల, ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.కుమార్, ఉపాధ్యాయులు వెంకటస్వామి, లక్ష్మణ్, సుమలత, మాదేవి తదితరులు పాల్గొన్నారు.

పీవీఆర్ పాఠశాలలో బ్లూ డే వేడుకలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి గ్రామ సమీపంలో పివిఆర్ పాఠశాలలో శనివారం స్థానిక పివిఆర్ పాఠశాలలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు బ్లూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్లూ రంగు చిన్నపిల్లలకు ఇష్టమైన రంగుగా భావిస్తారు. ఈ రంగు పిల్లల కంటికి ఒక ఆకర్షణగా ఉంటుంది. ఈ రంగు చూడడం వల్ల పిల్లలలో అంతర్గత శక్తి అభివృద్ధి చెందుతుంది. చిన్నారి విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు మనోవికాసానికి ఈ బ్లూరంగు ఎంతగానో ఉపయోగపడుతుంది. పిల్లలలో నూతన ఉత్తేజం కాన్ఫిడెన్స్ పెంపొందడానికి బ్లూ రంగు ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ పి.వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ బ్లూ డే సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లూ రంగు (నీలిరంగు) ప్రకృతిలో మమేకమైన రంగు అని, నీలిరంగు ప్రేమ, స్వేచ్ఛ, సమానత్వం, సజనాత్మకత, అంతర్గత శక్తికి ఒక రూపంగా భావిస్తారని తెలిపారు. ఈ నీలి రంగు యొక్క ప్రత్యేకత అది మానసిక వికాసాన్ని ఏ విధంగా పెంపొందిస్తుందో తమ ఉపన్యాసం ద్వారా తెలిపారు.ఈసందర్భంగా పాఠశాల కిండర్ గార్డెన్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత తరగతుల బోధన నిలిపివేస్తాం : పండిత జాక్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



9 10 ఉన్నత తరగతుల బోధన నిలిపివేస్తామని హెచ్చరిస్తూ శనివారం పండిత జిల్లా జాక్ అధ్యక్షులు ముల్కనూరి శంకర్, ప్రధాన కార్యదర్శి బెజ్జం సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి తదితరులు డీఈఓ రాముకు వినతి పత్రం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో భాషా పండితులకు నిరాశ కలిగిందని, జాబ్ చార్ట్ ప్రకారం ఉన్నత పాఠశాలలో తెలుగు, హిందీ భాషా పండితులు తొమ్మిది పది తరగతుల బోధనలో సహాయ నిరాకరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర పండిత ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి ఐక్యవేదిక తీర్మానించిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. పోరాట కార్యాచరణలో భాగంగా ఫిబ్రవరి 1 నుండి రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గ్రేట్-2 తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులు ఉన్నత తరగతుల బోధనలో అంటే 9, 10 తరగతిలో బోధించొద్దని నిర్ణయం తీసుకున్నారని, పండితుల జాబ్ చార్ట్ ప్రకారము 6,7,8 తరగతిలో మాత్రమే బోధిస్తూ తమ నిరసన తెలుపు చేస్తామని తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన పలువురు నాయకులు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని భార్గవి ఫంక్షన్ హాల్‌లో కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లి పుష్పలీల సోమయ్య చిన్న కుమారుడు భాస్కర్ యాదవ్ సౌమ్య వివాహ వేడుక శనివారం జరిగింది.ఈ సందర్భంగా నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్,ఎంపీపీ బస్వ సావిత్రిమల్లేష్, జెడ్పిటిసి పల్ల భార్గవి సుందర్ రాంరెడ్డి, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు నాయకులు రత్నాకర్ రెడ్డి, శ్రీకాంత్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఫిబ్రవరి 1,2 తేదీలల్లో 48 గంటల మౌన దీక్ష - అలేటి బాలకృష్ణ

నవతెలంగాణ-డోర్నకల్

వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర వీఆర్ఎ సంఘ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర విఆర్ఏ జేఏసీ హైదరాబాదు ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా సీఎం కెసిఆర్ 2017 నుండి పలు దఫాలుగా వివిధ సందర్భాలలో వీఆర్ఏలకు ప్రకటించిన పే స్కేల్, అర్హులైన వారికి పదోన్నతులు, వారసత్వ ఉద్యోగాలు జీవో విడుదలకై 80 రోజులు సమ్మె చేసి అనంతరం మంత్రి కేటీఆర్ పలుమార్లు చర్చలు జరిపి మునుగోడు ఎన్నికల తర్వాత వీఆర్ఏలకు సంబంధించిన అన్ని జీవోలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. నేటికీ సమ్మె విరమించి వంద రోజులు గడిచినప్పటికీ ఎటువంటి జీవోలు విడుదల కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 23 వేల వీఆర్ఏలు, వారికుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఆందోళనకు గురి అవుతున్నారు.రాష్ట్ర విఆర్ఏ జేఏసి ఇచ్చిన కార్యాచరణలో భాగంగా జిల్లా చైర్మన్ ఆదేశాల ప్రకారం ఫిబ్రవరి 1,2 తేదీలలో 48 గంటల మౌన దీక్ష ఇందిరా పార్కు దగ్గర చేయడానికి రాష్ట్ర విఆర్ఏ జేఏసీ పిలుపు నిచ్చింది అన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్ఏలు సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి గుగులో సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం డివిజన్ నాయకుడు సింహాద్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ హాజరై మాట్లాడారు. గిరిజన జిల్లాలో అత్యధికంగా విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సులకు మొగ్గు చూపుతున్నారని, గిరిజన విద్యార్థుల,దూరభారం వల్ల సాంకేతిక విద్యకు గిరిజన విద్యార్థులు, విద్యార్థినులుకు అందని ద్రాక్షగా అవుతుంది అని సూర్య ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కళాశాల లేకపోవడంతో వారు చదువుకోవడానికి ఇతర ప్రాంతాలు ,ఇతర జిల్లాలు వెళ్ళవలసి వస్తుందని, నిరుపేద కుటుంబం అవ్వడం వలన మధ్యలోనే కోర్సు పూర్తి చేయకుండా మానేస్తున్నారు అని అన్నారు. అందరికీ ఆమోదోగ్యమైన స్థానిక గిరిజన జిల్లా కేంద్రంలో సాంకేతిక పరిశోధన కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ల విడుదల చేయాలని, బడ్జెట్లో విద్య రంగానికి 30 శాతం కేటాయించాలని, నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, గిరిజన సంక్షేమ, గురుకులాల్లో, హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు రాజేష్, ఉపేందర్, నితిన్, వినోద్, ప్రవీణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ గేమ్‌కు ఎంపికైన జాహ్నవికి 50 వేల ఆర్థిక సహాయం

స్మైలీ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఫౌండర్ కోరుకోప్పుల మహేష్‌ను అభినందించిన గ్రామస్తులు, ఎస్సై పత్తిపాక జితేందర్



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన దోనికేని రమేష్ గౌడ్ చాలా సాధారణ కుటుంబం.రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. రమేష్ గౌడ్ కూతురు దోనకని జాహ్నవి షూటింగ్ బాల్ గేమ్ నేషనల్ స్థాయికి ఎంపిక అవడంతో ఉన్నత స్థాయికి ఎదగాలని స్మైలీ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ కోరుకొప్పుల మహేష్ సహకారంతో 50వేల రూపాయలను తన సొంతంగా ఇచ్చినట్లు ఎస్సై పత్తిపాక జితేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి ఫౌండర్ తండ్రి కోరుకొప్పుల రామానుజం చేతుల మీదుగా జాహ్నవికి ఘనంగా శాలువతో సత్కరించి 50 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాహ్నవి చిన్నప్ప నుండి గవర్నమెంట్ స్కూల్లో కష్టపడి చదువుతూ షూటింగ్ బాల్ గేమ్‌లో నేషనల్‌లకు సెలెక్ట్ అయింది. వారి యొక్క ఆర్థిక పరిస్థితుల కారణంగా నేషనల్ దాకా వెళ్లలేక పోతుంది. దీంతో విషయం తెలుసుకున్న నెల్లికుదురు గ్రామానికి చెందిన స్మైలీ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ కోరుకొప్పుల మహేష్ గౌడ్ దృష్టికి రాగానే నేషనల్ స్థాయికి పంపాలని ఉద్దేశంతో మహేష్ గౌడ్ వ్యక్తిగతంగా 50వేల రూపాయల ఆర్థిక సహాయం జహ్నవికి మహేష్ గౌడ్ అందించారు. ఇంత పెద్ద సహాయాన్ని అమ్మాయికి అందించిన ఫౌండర్ కోరుకోప్పుల మహేష్‌ను మండల ప్రజలు పొరపాటు వెంకటరెడ్డి ప్రజలు అభినందించారు.ఈ సందర్భంగా నేషనల్ గేమ్ సెలెక్ట్ అయిన జాహ్నవి నాకు సహకారం అందించిన వారికి కృతజ్ఞతగా రుణపడి ఉంటాను అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు పులి రామచంద్రు రమేష్ జగన్ గండి వెంకన్న ఎడ్ల మహేష్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు ఎట్టి పరిస్థితుల్లో సహించం

జిల్లా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్, ఆర్డీవో సిహెచ్.మధుమోహన్

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని జిల్లా టాస్ ఫోర్స్ కన్వీనర్, రెవెన్యూ డివిజనల్ అధికారి,సిహెచ్. మధుమోహన్ అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాల అనుమతులు తీసుకొని అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలు, కట్టడాలను శనివారం జనగామ పట్టణంలో కలెక్టరేట్ ఎదురుగా,(బతుకమ్మ కుంట) ప్రీస్టన్ కాలనీలలో కూల్చివేతలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ కన్వీనర్ సిహెచ్.మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు అనుమతులు తీసుకొని అనుమతులకు లోబడకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే చట్ట పరంగా చర్యలు తీసుకొని కూల్చివేతలు చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇప్పటికే పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించామని ఆయన చెప్పారు.ఈకార్యక్రమంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్, సిహెచ్. మధుమోహన్, జిల్లా కమిటీ సభ్యులు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ దేవేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ, జిల్లా ఫైర్ అధికారి, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



విద్య, వైద్యానికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-తొర్రూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యకు కనీస ప్రాధాన్యత ఇవ్వడం లేదని, కేంద్ర బడ్జెట్లో విద్యకు 10శాతం నిధులు, రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యారంగం పట్ల చిన్నచూపు చూస్తున్నాయని, కేంద్ర బడ్జెట్లో గత రెండు సంవత్సరాల నుంచి విద్యకు మూడు శాతం మించి నిధులు ఇవ్వడం లేదని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తుందని 2014-15 బడ్జెట్లో 10.89 శాతం నిధులు కేటాయించినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ తర్వాత సంవత్సరాల నుంచి విద్యకు ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తున్నారని ఆరోపించారు. గత రెండు సంవత్సరాల బడ్జెట్లో విద్యకు నిధులు ఆరు శాతం పెంచడం లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోని కేరళ, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ లాంటి రాష్ట్రాల్లో 25శాతం పైగా నిధులు కేటాయిస్తున్న మన రాష్ట్రంలో ఇలా ఆరు శాతం కేటాయిస్తూ మన రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాల ఆదర్శంగా తీసుకోమని చెప్పడం చూస్తుంటే సిగ్గు అనిపిస్తుందని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు 30శాతం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం 10శాతం నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వస్తాం సాయికిరణ్, కిన్నెర సోయల్, యశ్వంత్, ముఖేష్, నరేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

బయ్యారం : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగు వెంకటేష్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యకు కనీస ప్రాధాన్యత ఇవ్వడం లేదని కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యారంగం పట్ల చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందని అన్నారు. లేని యడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల ఉదయ్, గనేష్, తుడుం పవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యపై... జనవరి 31న ధర్నాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెవలప్మెంట్ కోసమని విద్యుత్ మండలి చేస్తున్న బలవంతపు డబ్బులు వసూలు పై జనవరి 31న పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నామని సిపిఐ (ఎంఎల్)ప్రజాపందా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు రైతాంగానికి చిన్న తరహా కుటీర పరిశ్రమలకు కరెంటు కోతలు భారీగా పెంచిందని ఆరోపించారు. 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు జరుగుతున్న కరెంటు కోతలు ఏమిటని చంద్రన్న ప్రశ్నించారు. రాష్ట్రంలో 27 లక్షల పంప్ సెట్లు ఉంటే వాటికి 24 గంటల కరెంటు ఇవ్వకున్నా ఇచ్చినట్టుగా అబద్ధాల ప్రచారం కేసిఆర్ ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యుత్తు మండలకి ఇయ్యాల్సిన 33 వేల కోట్లు బకాయిలను విడుదల చేయని కారణంగా ఆ లోటు భర్తీ పేరుతో వినియోగదారులైన పేద మధ్యతరగతి సామాన్య ప్రజానికంపై కోట్లాది రూపాయలు బలవంత వసూళ్లకు విద్యుత్ శాఖ పాల్పడుతుందని ఆరోపించారు. విద్యుత్ మండలి గత నాలుగు సంవత్సరాలుగా వరుసగా వస్తున్న లోటును భర్తీ చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగే ధైర్యం చేయకుండా స్వతంత్ర సంస్థగా పనిచేస్తున్న విద్యుత్ మండలిని రాష్ట్ర ప్రభుత్వం రోజురోజుకీ నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. లోటు భర్తీ పేరుతో ప్రజలపై మోపుతున్న ఈ భారాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు.అందులో భాగంగా జనవరి 31న రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలోని విద్యుత్ సంస్థల వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానంపై ప్రజలు వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రన్న కోరారు.



గణిత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (టీఎస్ కాస్ట్) వారిచే నిర్వహించబడుతున్న హనుమకొండలోని రీజనల్ సైన్స్ సెంటర్ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలోని కూనూర్ గ్రామం నందు జాతీయ గణిత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం మాథమేటిక్స్ డే నిర్వహించడం జరిగింది. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడేలా ఆర్.డి. శర్మ, ఆర్.ఎస్.అగర్వాల్ గణిత పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. వ్యాసరచన పోటీలో బి.హరిత, కె.శ్రీజ, బీ.పౌర్ణమి, ఎం.కీర్తన, ఉపన్యాస పోటీలో ఎం.సాత్విక, ఎస్.శ్రీవిద్య, వి.స్రవంతి, ఈ. కేజీయ క్విజ్ పోటీలలో హరిత, శ్రీజ, రవళి, కేజీయా బహుమతులు సాధించారు. టీఎస్ కాస్ట్ ప్రతినిధులు సాయిని అశోక్ కుమార్, కీర్తి వివేక్‌లు పాఠశాల గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవి, వేణుగోపాల్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఎస్ఎంసి చైర్ పర్సన్ ఎల్లాచారి, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్ బాబు, చంద్రమోహన్, గిరిజ, ప్రభాకర్, స్వరూప రాణి, అనిల్, విజయశ్రీ, సిరాజ్ ,ఉమా తదితరులు పాల్గొన్నారు.



రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గార్ల

రథ సప్తమి సందర్భంగా మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం స్థానిక ప్రజా ప్రతి నిధులతో కలిసి దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని సందర్శించారు. అనంతరం మూడ్ తండాకు వార్డు సభ్యులు యం.రాందాస్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వస్త్రాలను అందించి నూతన వధువరూలను ఆశీర్వదించారు.జడ్పీ చైర్మన్ వెంట జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీ,ఎంపీపీ మూడ్ శివాజీ చౌహాన్,ఆలయ కమిటి చైర్మన్ బానోత్ అమర్ చంద్,నాయకులు గుండా వెంకట్ రెడ్డి,భూక్యా నాగేశ్వర రావు, షేక్ పాషా,అశోక్, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నందులాల్, మల్లిబాబు, శంకర్,శ్రావణ్,నాగరాజు,ప్రవీణ్, తాళ్లూరి శ్రీను, బిక్షం, సతీష్ పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తెలంగాణ-కొడకండ్ల

1990-91 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తిరుమలగిరి మండలం మామిడాల గ్రామానికి చెందిన మిత్రుడు డి.వెంకన్న కుమార్తె అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తోటి మిత్రులు ఆయన కుటుంబానికి 23 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మిత్రుల కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో సర్వర్, శ్రీదేవి, సరిత, రవి, శ్యామ్, నవీన్, వెంకన్న, సోమన్న, ఉప్పల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను... సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పాలకుర్తి

గొర్రెలు, మేకల కాపరులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జీఎంపిఎస్ మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్ సూచించారు. జీఎంపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో గల పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి మాడపల్లి శశాంక్ రెడ్డి, జీఎంపిఎస్ జిల్లా సలహాదారు నకిర్త యాకయ్య, పాలకుర్తి పెద్ద గొల్ల సలేంద్ర సోమన్నలతో కలిసి జీఎంపిఎస్-2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ గొల్ల కురుమల ఐక్యతకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ మండల ఉపాధ్యక్షులు శీల లింగన్న, దర్దేపల్లి, పాలకుర్తి సొసైటీల అధ్యక్షులు బెల్లి లింగన్న, కొంగరి ఐలయ్య, బెల్లి యుగంధర్, సుధాకర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో...



నవతెలంగాణ-బయ్యారం

మండల యాదవ కమిటీ ఆధ్వర్యంలో జీఎంపిఎస్ జిల్లా నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను మండల అధ్యక్షుడు దూదిమెట్ల మోహన్ రావు యాదవ్, కార్యదర్శి నీలారపు సంపత్ యాదవ్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దుదిమెట్ల మోహన్ రావు యాదవ్, మండల గౌరవ అధ్యక్షులు నద్దునూరి లింగయ్య, మండల యాదవులు, వంగ ప్రమోద్, కేస సందీప్, ఏనుగుల వంశీ, నీలారపు సతీష్, కొంపెల్లి అమరానాథ్, జెట్టి ఉమ శంకర్, మద్దెనేని ఐల్లయ్య, సోమనబోయిన రాజు పాల్గొన్నారు.

కొడకండ్లలో...



నవతెలంగాణ-కొడకండ్ల

గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా కమిటీ క్యాలెండర్‌ను మండల శాఖ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ ఏడి చంద్రమోహన్ శనివారం పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఆవరణలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారులు ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూదిమెట్ల సోనా బాబు, మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్, సంఘం సభ్యులు బిక్షపతి, కొమురయ్య, రాకేష్, నరసయ్య, లింగయ్య, కొమురయ్య, వెటర్నరీ సిబ్బంది కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 3న మహబూబాబాద్ మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఫిబ్రవరి నెల మూడో తేదీన శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు మహబూబాబాద్ మండల ప్రజాపరిషత్ కార్యాలయములో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు మహబూబాబాద్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి సకాలంలో హాజరు కావాలని తెలిపారు.